# DD9 వార్త

తెలుగు దినపత్రిక


**మంచిమాట**

అతి కామం వల్ల రావణాసురుడు, అతి ఆశ వల్ల దుర్యోధనుడు, అతి దానం వల్ల బలి చక్రవర్తి నశించారు. కాబట్టి 'అతి' అన్నింటా వర్జనీయమే.

## తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

- గత పదేళ్లలో క్రీడలను పట్టించుకోని ప్రభుత్వం
- ఎల్బీ స్టేడియంలో ఎమ్మెల్యేల క్రీడలను ప్రారంభించిన సిఎం

**హైదరాబాద్, (డిడి9 వార్త):** ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రజాప్రతినిధుల స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు మంచి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. తమ కేబినెట్‌లోనూ మంచి క్రీడాకారులు ఉన్నారన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారికి క్రీడలు ఓ ఉపశమనం అని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణ ఒకప్పుడు క్రీడల రాజధానిగా ఉండేది. కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కనుమరుగైందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 'యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు యత్నిస్తున్నాం. ఫామ్‌హౌస్‌లు, పబ్బులు వంటివాటికి యువత దూరంగా ఉండాలి. బీఆరఎస్ ఆలోచనలు ఫామ్‌హౌస్‌లు, పబ్బుల్లో పార్టీలు, విందులే' అని ప్రతిపక్ష పార్టీపై విమర్శలు గుప్పించారు

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 01 సంచిక : 217 హైదరాబాద్, మార్చి, ఆదివారం 29, 2026 పేజీలు : 06 వెల : 3.00



# మూసీని అడ్డుకుంటే శివతాండవమే



- ప్రజలే అడ్డుకున్న వారికి బుద్ధి చెబుతారు
- మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం
- దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం
- మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సిఎం రేవంత్

**హైదరాబాద్, (డిడి9 వార్త):** రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరాబాద్ నగరం మత

మిగతా 2వ పేజీలో..

మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా

## టిఎఫ్ జెఏ డైరీ ఆవిష్కరణ

2026–2027 డైరీ, ఇన్సూరెన్స్ రెన్యువల్ ఆవిష్కరణ

జర్నలిస్టుల సంక్షేమానికి కీలక నిర్ణయాలు

ఇన్సూరెన్స్ కవరేజ్ ₹5 లక్షల నుంచి ₹10 లక్షలకు పెంపు

ప్రతి కుటుంబానికి (2+2) ఆరోగ్య భద్రతప్రత్యేక యాక్సిడెంట్ పాలసీ ప్రవేశపెట్టిన టిఎఫ్ జెఏ

ప్రమాదం తర్వాత బెడ్ రెస్ట్ సమయంలో ఆర్థిక సహాయం

ప్రతి వారం ₹10,000 చొప్పన భరోసా

జర్నలిస్టులకు ఐడి కార్డులు పంపిణీ

టిఎఫ్ జెఏ కార్యక్రమాలకు మెగాస్టార్ ప్రశంసలు

₹5 లక్షల చెక్కు అందజేసిన చిరంజీవి

సభ్యుల సంక్షేమానికి వినియోగించాలన్న సూచన

పాల్గొన్నా ప్రెసిడెంట్ వై.జె. రాంబాబు,ప్రధాన కార్యదర్శి ప్రసాదం రఘు, ట్రెజరర్ నాయుడు సురేంద్ర, వారణాసి లక్ష్మీనారాయణ

ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల సమక్షంలో ఘనంగా కార్యక్రమం



3

## ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదం

మెట్రో విస్తరణకు మార్గం సుగమం

తీర్మానం ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్



2

# పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం

నియామకాల్లో తీరని జాప్యం

ఆర్టీసీ, బిసి, సంక్షేమంలోనూ అదే వైఖరి

అసెంబ్లీ నుంచి బిఆరఎస్ వాకౌట్

**హైదరాబాద్, (డిడి9 వార్త):** పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆరఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. పోలీస్ నియామకాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. వడ్డించేవాడు

మిగతా 2వ పేజీలో..





## అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

- నెయిడా జేవర్‌లో దేశంలోనే అతిపెద్ద విమానాశ్రాయం
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ
- నోయిడా మూఢనమ్మకాన్ని చెరిపేసామని వ్యాఖ్య
- పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు

**హైదరాబాద్, (డిడి9 వార్త):** మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈసందర్భంగా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన

మిగతా 2వ పేజీలో..

## కాళేశ్వరం అవినీతికి కెసిఆర్ బాధ్యుడు

- అవినీతిని పట్టుకోవడంలో సిఎం రేవంత్ విఫలం
- కవితకు ప్రజాదరణ ఉంటే ఆదరిస్తారు
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్



2



# మూసీని అడ్డుకుంటే శితాండవమే

మొదటిపేజీ తరువాయి

సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలు పెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అని వివరించారు.. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారిందని దానిని మార్చాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, సిఎస్ రామకృష్ణారావు,డిజిపి శివధర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# కాళేశ్వరం అవినీతికి కెసిఆర్ బాధ్యుడు

హైదరాబాద్, (డిడి9 వార్త):

కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆరఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపీ పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిదని అన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు గుడ్లు గుర్తుకు వస్తాయి. గాడిద గుడ్లు అంటారు. ఎన్నికలు అయిపోయాక తొండలు గుర్తుకు వస్తాయి. తొక్కుడు గుర్తుకు వస్తుందన్నారు. కాళేశ్వరం గురించి ప్రస్తావిస్తూ.. ఆ ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.. కాళేశ్వరం కూలిపోవడానికి అప్పుడున్న బీఆరఎస్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని



విమర్శించారు. రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లు కలిసే రాజకీయం చేస్తారని ఆరోపించారు.

'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకి ముఖ్యమంత్రి.. ఉత్తరాది రాష్ట్రాల నాయకుడు కాదు. ముందు మీరు ప్రకటించిన మొదలు ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి. కేంద్రం ఏమిస్తున్నదో తెలంగాణ ప్రజానీకానికి తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఖజానా పరిస్థితి బాగాలేదు.' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడతారనే ప్రచారంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ..'తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ స్థాపించే హక్కు కలిగి ఉంటారు. అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించింది. కవిత కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనను స్వాగతిస్తున్నాం' అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యయుతంగా ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు.. ప్రజలకు ఉపయోగ పడితే ఆ ఆ పార్టీలను వారు స్వాగతిస్తారన్నారు.

# పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

కానీ ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడే వారు పోలీసులు అని.. రాష్ట్రం కోసం సమాజం పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులను కేసీఆర్ ఎంతగానో గౌరవించారని అన్నారు. 40, 50 పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. కొన్ని జిల్లాలకు మాత్రమే టీఏలు, డీఏలు ఇస్తున్నారని తెలిపారు. ఏడు టీఏ బిల్లులు, మూడు సరెండర్ లీవులు, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పోలీసుల భద్రత పథకాన్ని ఒక లక్షకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కనబెట్టారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులకు ఈహెచఎస్‌ను ఇంప్లిమెంట్ చేస్తలేరని పేర్కొన్నారు. 2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని అన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే 400 కోట్ల బ్జడెట్‌ను ఎందుకు తగ్గించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. పెంచాల్సిన బ్జడెట్ ఎందుకు తగ్గించదని నిలదీశారు. మా ప్రశ్నలకు మంత్రి నుంచి ఎలాంటి అస్యూరెన్స్ లేదని మండిపడ్డారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు , కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని హరీశ్‌రావు అన్నారు. పోలీసుల టీఏలు, డీఏలు, సరెండర్ లీవులు విడుదల చేయనందుకు నిరసనగా, పోలీసుల ఆరోగ్య భద్రతా పథకంపై భరోసా ఇవ్వనందుకు నిరసనగా, పోలీసు శాఖలో ఉన్న 17వేల ఖాళీల భర్తీపై సమాధానం చెప్పనందుకు నిరసనగా, పోలీసులకు కొత్త వాహనాల విషయంలో సమాధానం చెప్పనందుకు నిరసనగా, బీసీల ఆత్మగౌరవ విషయంలో స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా, బీసీ సబ్`లాన్ నిదుల కేటాయింపుపై వైఖరి చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్ చెప్పనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు.

# అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు.

విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ మాట్లాడారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా.. నన్నుకూడా రావొద్దని చెప్పారు. 'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. వి□రు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి




వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1989లో ఎన్‌డీ తివారీ, 1995లో ములాయంసింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా`ఢిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ రైల్వేను నోయిడా నుంచి కాకుండా దిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం అన్నారు. ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్‌గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూకదాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక.. లఖ్‌నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. ఆయన 2017లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలుమార్లు ఆ నగరంలో పర్యటించారు. ఆ తర్వాత 2022లో రెండోసారి సీఎంగా గెలిచారు. 2027లో మరో దఫా ఎన్నికలకు వెళ్లనున్నారు. ఇకపోతే పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని మోదీ అన్నారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందన్నారు. ఈ సంఘర్షణ కారణంగా.. ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందన్నారు. ప్రతి దేశం ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. దీనినుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు, రైతులపై యుద్ధ భారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సంక్షోభ సమయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో అభివృద్ధి కొనసాగుతోందన్నారు. ఇక, ఇలాంటి సమయంలో ప్రజలు ఐక్యతతో ఉండాలని, ప్రశాంతతను పాటించాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోన్న ఇంధన సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ.. ఈ విషయంపై ప్రజలను భయాందోళనకు గురిచేసే తప్పుడు ప్రచారాలు చేయొద్దని రాజకీయ పార్టీలను కోరారు. తమ ప్రభుత్వ విధానాలు.. దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటాయన్నారు. నోయిడాలోని జేవర్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో రూ.11,200 కోట్లతో ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. అధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సాయంతో, 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయ రన్‌వేపై అతి పెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో`లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌నూ నిర్మించారు. కార్యక్రమంలో యూపి సిఎం యోగి, కేంద్రమంత్రి రమ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

మొదటిపేజీ తరువాయి

రేవంత్. ఎల్బీ స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడం సహా రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి నింపుతున్నామన్న ఆయన.. వారు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. 'స్పోర్ట్స్, కల్చరల్ మీట్`2026' పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలో మంత్రి కొండా సురేఖ మొదటి బహుమతి గెలుచుకోగా.. ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాగమయి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ, నిరంతరం సమస్యల పరిష్కారం కోసం విరామం లేకుండా పని చేసేవారికి ఇది అద్భుత అవకాశం అన్నారు. ఇక్కడ అద్భుతంగా ఆడలేకపోవచ్చు గానీ, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అవుతుందన్నారు. ఈ మైదానంలో శిక్షణ పొందిన వారు మంత్రివర్గంలో ఉన్నారు. క్రికెట్‌లో దేశానికి వన్నె తెచ్చిన అజారుద్దీన్ మంత్రివర్గ సభ్యుడిగా ఉన్నారు. రంజీ క్రికెట్ ఆడిన వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారు. ఒకప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కరవైంది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని సీఎం కప్ పోటీలను నిర్వహించాం అన్నారు. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. చదువుతోపాటు క్రీ



డల్లో ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నా. క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చాం అని అన్నారు. దీనిపై ప్రతిపక్ష నాయకులు వివాదం సృష్టించే ప్రయత్నం చేశారు. మెస్సీ ఇక్కడికి వస్తే.. హైదరాబాద్ ఖ్యాతి ప్రపంచానికి తెలిసింది. ఎల్బీ స్టేడియం రాజకీయ కార్యకలాపాలకే పరిమితమైంది. దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గచ్చిబౌలి స్టేడియంను ప్రపంచ క్రీడా పోటీలు నిర్వహించేలా అభివృద్ధి చేయబోతున్నాం. బేగంపేట హాకీ క్రీడా మైదానాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. ఫుట్‌బాల్‌లో గతంలో దేశానికి మెడల్స్ తెచ్చిన వారిలో నలుగురు మన ప్రాంతానికి చెందినవారున్నారు. మళ్లీ ఆ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం దారుణం

హైదరాబాద్,మార్చి29:

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. బడ్జెట్‌కు సంబంధించి డిమాండ్ బుక్, అవుట్ కమ్ బడ్జెట్ బుక్ ఒకేలా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారో? సర్కస్ నడిపిస్తున్నారో అర్థం కావడం లేదంటే నిప్పులు చెరిగారు. జగదీశ్ రెడ్డి వి□డియాతో చిట్ చాట్‌లో మాట్లాడుతూ.. డిమాండ్ బుక్స్‌లో అవుట్ కమ్ బడ్జెట్ ముద్రించారని తెలిపారు. అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి తన సొంత ఆర్థిక కారణాలపై బిజీగా ఉన్నట్లు అనిపిస్తుందని విమర్శించారు. తప్పు చేసి సరిదిద్దుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవుట్ కమ్ బ్జడెట్, ఈ ఏడాది గ్రాంట్స్ బుక్‌లు ఒకేలా ఉన్నాయని విమర్శించారు. గతంలో సాధించిన ఫలితాలు, ఈ ఏడాది గ్రాంట్స్‌పై ప్రభుత్వానికి స్పష్టత లేదని అన్నారు. డిమాండ్ బుక్, అవుట్ కమ్ బ్జడెట్ బుక్ ఒకేలా కాపీ పెస్ట్ చేశారని అన్నారు. ఉన్నది ఉన్నట్లు రెండు బుక్‌లు తయారుచేస్తే.. ప్రభుత్వం ఎలా నడుపుతున్నారని ప్రశ్నించారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లులపై ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఇది పొరపాటు కాదు నేరమే అని స్పష్టం చేశారు. తక్షణమే తప్పును సర్దుకొని సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సభలో ఇదే విషయమై మాట్లాడతానని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

- **అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదం**
- **మెట్రో విస్తరణకు మార్గం సుగమం**
- **తీర్మానం ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్**

హైదరాబాద్, (డిడి9 వార్త):

హైదరాబాద్ మహానగర రవాణా వ్యవస్థలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇప్పటివరకు ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో మెట్రో రైలు ఇకపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆస్తిగా మారిపోనుంది. నగరవాసుల చిరకాల వాంఛ అయిన మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సాహసోపేతమైన అడుగు వేసింది. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో మెట్రో నెట్వర్క్‌ను భారీగా విస్తరించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రణాళికలను సిద్ధం చేసింది. అయితే ప్రస్తుతం ఫేజ్`1 ప్రైవేట్ నిర్వహణలో ఉండటం వల్ల, కొత్తగా చేపట్టబోయే ఫేజ్`2 పనులకు అనేక సాంకేతిక, చట్టపరమైన అడ్డంకులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన కొన్ని నిబంధనలను పరిష్కరించాలన్నా, మెట్రో విస్తరణ వేగంగా జరగాలన్నా మొత్తం నెట్వర్క్ ప్రభుత్వ ఆధీనంలో ఉండటం అత్యవసరమని ముఖ్యమంత్రి సభలో వివరించారు. అందుకే ఎల్ అండ్ టీ సంస్థ నుండి మెట్రో ఫేజ్`1ను 'హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ' ద్వారా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుందని వివరించారు. ఈ స్వాధీన ప్రక్రియతో పాటు మెట్రోను నగరం నలుమూలలా విస్తరించేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలను ఆవిష్కరించింది. ఫేజ్`2ఏ కింద సుమారు 76.4 కిలోమీటర్ల మేర కొత్త మార్గాల నిర్మాణం చేపట్టబోతుండగా, ఫేజ్`2బి కింద మరో 86.1 కిలోమీటర్ల విస్తరణ కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ఈ విస్తరణ పూర్తయితే హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. నగరంలో వేగంగా పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మెట్రో సేవలను మెరుగుపరచడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వం నేరుగా నిర్వహణ బాధ్యతలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో టిక్కెట్ ధరల నియంత్రణ, మెరుగైన సౌకర్యాలు , కొత్త మార్గాల అనుసంధానం మరింత సులభతరం కానుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఫేజ్`2 విస్తరణకు త్వరితగతిన ఆమోదం పొందేందుకు కూడా ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తానికి, మెట్రో రైలుపై ప్రభుత్వ పెత్తనం పెరగడం వల్ల సామాన్య ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని, నగరం ప్రపంచ పటంలో ఒక అత్యాధునిక రవాణా వ్యవస్థ కలిగిన మెట్రోపాలిటన్‌గా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే అసెంబ్లీలో తీర్మానాలను ఏకపక్షంగా ఆమోదించడం సరికాదని ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు. నష్టాలతో సతమతమవుతున్నామని, మెట్రో రైలు నిర్వహణ నుంచి తప్పుకొంటామని నాలుగైదేళ్లుగా ఎలఅండ్‌టీ సంస్థ చెబుతోంది. ఇదే విషయాన్ని గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లింది. సుదీర్ఘ చర్చల తర్వాత ఎలఅండ్‌టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణంతో పాటు సంస్థ ఈక్విటీ వాటా రూ.2 వేల కోట్లను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఎలఅండ్‌టీ నుంచి మెట్రో రైలును టేకోవర్ చేసిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండానే ప్రభుత్వం కార్యకలాపాలను నిర్వహించనుంది.



## హంగర్గ గ్రామం నుండి కొండగట్టుకు మహా పాదయాత్ర ఆంజనేయ స్వాములు

**నిజాంబాద్ పోతంగల్ మార్చ్ 28 (డిడి9 వార్త)**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం లోని హంగర్గా గ్రామం నుండి కొండగట్టు కు మహా పాదయాత్రగా వెళ్తున్న ఆంజనేయ స్వాములు గత కొన్ని సంవత్సరాల నుండి మహా పాదయాత్రగా కొండగట్టుకు వెళుతున్నామని ఆంజనేయ స్వాముల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాంగర్గా స్వాములు పాల్గొన్నారు.

## సారంగాపూర్‌లో పేకాట స్థావరంపై సీసీఎస్ మెరుపుదాడి

**నిజామాబాద్ జిల్లా 28 మార్చి (డీడీ9 వార్త) :**

నిజామాబాద్ నగరంలోని సారంగాపూర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసులు మెరుపుదాడి నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ మస్తాన్ వలి ఆధ్వర్యంలో సీసీఎస్ సిబ్బంది ఈ దాడులు చేపట్టారు. నగరంలో పేకాట, జూద కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీస్ కమిషనర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో సీసీఎస్ బృందం అప్రమత్తంగా నిఘా నిర్వహిస్తోంది. ఈ క్రమంలో 6వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సారంగాపూర్ ప్రాంతంలో పేకాట జరుగుతోందని సమాచారం అందడంతో సీసీఎస్ సిబ్బంది అక్కడికి వెళ్లి ఆకస్మికంగా దాడి చేశారు. దాడి సందర్భంగా పేకాట ఆడుతున్న 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 7 సెల్ ఫోన్లు, రూ.5,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని తదుపరి విచారణ మరియు చట్టపరమైన చర్యల కోసం 6వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. నగరంలో ఎక్కడైనా పేకాట, జూదం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.



## కళాభవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

**నిజామాబాద్ జిల్లా 28 మార్చి (డీడీ9 వార్త) :**

భీంగల్ మండలంలోని ప్రజా జానపద కళాకారుల కోసం కళాభవనం నిర్మించేందుకు తగిన స్థలం కేటాయించాలని కళాకారులు స్థానిక అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం భీంగల్ ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. మండలంలోని పలు గ్రామాల్లో భజన, సింధు, నాటక తదితర జానపద కళలకు చెందిన కళాకారులు పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళలు ఇప్పటికీ కొనసాగుతున్నప్పటికీ వాటిని అభ్యసించేందుకు, ప్రదర్శనలు నిర్వహించేందుకు సరైన వేదిక లేక కళాకారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం కళాకారులు తమ సాధన కోసం మరియు కార్యక్రమాల నిర్వహణ కోసం తగిన స్థలం లేక వివిధ ప్రదేశాల్లో ఇబ్బందులతో కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తోందన్నారు. జానపద కళలను సంరక్షించడానికి, యువతలో వాటిపై ఆసక్తి పెంచేందుకు మండల కేంద్రంలో ప్రత్యేకంగా కళాభవనం ఏర్పాటు చేయడం అవసరమని అభిప్రాయపడ్డారు. కాబట్టి భీంగల్ మండల కేంద్రంలో జానపద కళాకారుల సౌకర్యార్థం కళాభవనం నిర్మాణానికి తగిన స్థలం కేటాయించాలని ఎంపీడీవోను కోరారు. ప్రభుత్వం జానపద కళలను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



# మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా టిఎఫ్ జెఎ డైరీ ఆవిష్కరణ

- 2026–2027 డైరీ, ఇన్సూరెన్స్ రెన్యువల్ ఆవిష్కరణ
- జర్నలిస్టుల సంక్షేమానికి కీలక నిర్ణయాలు
- ఇన్సూరెన్స్ కవరేజ్ ₹5 లక్షల నుంచి ₹10 లక్షలకు పెంపు
- ప్రతి కుటుంబానికి (2+2) ఆరోగ్య భద్రత
- ప్రత్యేక యాక్సిడెంట్ పాలసీ ప్రవేశపెట్టిన టిఎఫ్ జెఎ
- ప్రమాదం తర్వాత బెడ్ రెస్ట్ సమయంలో ఆర్థిక సహాయం
- ప్రతి వారం ₹10,000 చొప్పన భరోసా
- జర్నలిస్టులకు ఐడి కార్డులు పంపిణీ
- టిఎఫ్ జెఎ కార్యక్రమాలకు మెగాస్టార్ ప్రశంసలు
- ₹5 లక్షల చెక్కు అందజేసిన చిరంజీవి
- సభ్యుల సంక్షేమానికి వినియోగించాలన్న సూచన
- పాల్గొన్నా ప్రెసిడెంట్ వై.జె. రాంబాబు,ప్రధాన కార్యదర్శి ప్రసాదం రఘు,
- ట్రెజరర్ నాయుడు సురేంద్ర, వారణాసి లక్ష్మీనారాయణ
- ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల సమక్షంలో ఘనంగా కార్యక్రమం



**హైదరాబాద్,మార్చి 28,(డిడి9 వార్త):**

తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతి సంవత్సరం తెలుగు సంవత్సరాది సందర్భంగా జర్నలిస్టుల కోసం డైరీ విడుదల చేయడం, ఇన్సూరెన్స్ ప్లాన్‌ను రెన్యువల్ చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది.2026-2027 సంవత్సరానికి సంబంధించిన డైరీ మరియు ఇన్సూరెన్స్ రెన్యువల్‌ను మెగాస్టార్ చిరంజీవి గారి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.

ఈ ఏడాది ప్రత్యేకంగా, ప్రతి ఫిల్మ్ జర్నలిస్ట్ కుటుంబానికి (2+2) అందించే ఇన్సూరెన్స్ కవరేజీని ₹5 లక్షల నుంచి ₹10 లక్షలకు పెంచడం జరిగింది.అదేవిధంగా, ప్రమాదాల సమయంలో జర్నలిస్టులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రత్యేక యాక్సిడెంట్ పాలసీ ప్రవేశపెట్టారు.

ఏదైనా ప్రమాదం కారణంగా 2 నుంచి 12 నెలలు బెడ్ రెస్ట్ అవసరమైన పరిస్థితుల్లో, ప్రతి వారం ₹10,000 చొప్పున సహాయం అందేలా ఈ పాలసీ రూపొందించబడింది.తెలుగు ఫిల్మ్ జర్నలిస్టులకు గుర్తింపు కల్పించే విధంగా అసోసియేషన్ తరపున ఐడి కార్డులు జారీ చేయగా, వాటిని కూడా చిరంజీవి గారు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి గారు టిఎఫ్ జెఎ చేపడుతున్న కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందిస్తూ ₹5 లక్షల చెక్కును అందించి, సభ్యుల సంక్షేమానికి వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిఎఫ్ జెఎ ప్రెసిడెంట్ వై.జె. రాంబాబు, ప్రధాన కార్యదర్శి ప్రసాదం రఘు, ట్రెజరర్ నాయుడు సురేంద్ర, పొలిటి బ్యూరో కన్వీనర్ వారణాసి లక్ష్మీనారాయణతో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ మరియు పోలిట్ బ్యూరో సభ్యులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**డిడి9 వార్త గుడిహత్నూర్:**



మండలంలోని మేకలగండి వద్ద 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం, ఉట్నూర్ మండలం బిర్సాయిపేట్ గ్రామానికి చెందిన అప్సర్ ఖాన్ ఆయన భార్య రుమానా బేగం ద్విచక్ర వాహనంపై ఆదిలాబాద్ వైపు ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో మేకలగండి వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ వారి వాహనాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో దంపతులు ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే హైవే అంబులెన్స్ సిబ్బంది వారిని చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో డ్యూటీ వైద్యులు రుమానా బేగంను పరీక్షించగా, ఆమె అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**జుక్కల్, మర్చి 28(డిడి9 వార్త):**

మద్నూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న విధానం, విద్యార్థుల హాజరు శాతం, కేంద్రంలో కల్పించిన సౌకర్యాలపై విద్యాశాఖ అధికారి రాజును అడిగి తెలుసుకున్నారు.పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్యం మరియు భద్రత దృష్ట్యా వైద్య సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యభిచార గృహాలపై సీసీఎస్ మెరుపుదాడి

**నిజామాబాద్ జిల్లా 28 మార్చి (డీడీ9 వార్త) :**

నిజామాబాద్ నగరంలోని గాయత్రి నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న వ్యభిచార గృహాలపై సీసీఎస్ పోలీసులు మెరుపుదాడులు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ ఇన్‌చార్జి మస్తాన్ వాలి ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం ఈ దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా ఇద్దరు విటురాళ్లు, ఇద్దరు విటుడులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఐదు మొబైల్ ఫోన్లు, రూ.5,690 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని తదుపరి చర్యల కోసం నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.



## హనుమాన్ జయంతి సందర్భంగా నిషేధాజ్ఞలు

**నిజామాబాద్ జిల్లా 28 మార్చి (డీడీ9 వార్త) :**



హనుమాన్ జయంతి పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు జారీ చేసినట్లు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. పరిస్థితులను సమీక్షించిన అనంతరం బీఎన్ఎస్ఎస్ సెక్షన్-163 కింద ఈ ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ ఆదేశాలు మార్చి 31 నుండి ఏప్రిల్ 4 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఎలాంటి సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించాలన్నా ముందుగా అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు నిషేధమన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం లేదా మత్తు పదార్థాల వినియోగం, టపాకాయలు కాల్చడం, డీజేలు వంటి అధిక శబ్ద పరికరాల వినియోగం, బైక్ ర్యాలీలు నిర్వహించడం నిషేధమని తెలిపారు. జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగాన్ని కూడా నిషేధించినట్లు పేర్కొన్నారు. విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, మిలిటరీ/పారా మిలిటరీ సిబ్బంది, హోం గార్డులకు ఈ ఆదేశాలు వర్తించవని తెలిపారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై బీఎన్ఎస్ సెక్షన్ 223 సహా ఇతర చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# బోథ్లో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు చేయాలి.. ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- ఆర్టీసీ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**బజార్హత్నూర్, (డిడి 9వార్త న్యూస్ ):-**



అసెంబ్లీ హాలులో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సమ స్యలపైశనివారంనిర్వహించిన సమావేశానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ. బోథ్ మండల కేంద్రంలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని, అదే విధంగా బోథ్ నియోజక వర్గంలోని అన్ని గిరిజ నగ్రామా


లకు ఆర్టీసీ సేవలు కనెక్టివిటీ చేయాలని తెలిపారు.బోథ్ నుంచి మహా పోచమ్మ నుంచి నిర్మల్, ఇటు మహారాష్ట్ర లోని శివుని, చికిలి, బైంసా, కిన్వాట్, మాహుర్, నాందేడ్ తదితర అంతరరాష్ట్ర బస్సు సర్వీస్ లు నడపటంతో ఆర్టీసీ ఆదాయం పెరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అదే

విధంగా ఇచ్చొడ మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం సీసీ రోడ్లు, మరుగుదొడ్లు, రెస్ట్ రూంలు, త్రాగు మంచి నీటి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చా రు . అదే విధంగా జిల్లా కేంద్రానికి, హైదరాబాద్ రాజధాని కి నియోజకవర్గంలో ని ప్రతి గ్రామం వారికి బస్సు సర్వీస్ చేరువగా చేయాలని, మేజర్ రిమోట్, కనెక్టివిటీ గ్రామాల్లో బస్ షెల్టర్లు ఏర్పా టు చేయాలని కోరారు.

# రాజీమార్గమే రాజా మార్గం

**బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కుంభ సందీప్.**

**బోథ్,మార్చి28(డిడి 9వార్త ):**



Disposal Report

Telangana State Legal Services Authority - Hyderabad

District Name : ADILABAD — Location Name : BOATH

| S.NO | CATEGORY NAME | NO. OF IDENTIFIED CASES | NO. OF REFERRED CASES | NO. OF DISPOSED CASES | AMOUNT OF DISPOSED CASES |
|---|---|---|---|---|---|
| | REGULAR - CRIMINAL CASES | | | | |
| 1 | CALENDER CASES(EXCISE) | 160 | 160 | 88 | 0 |
| 2 | CALENDER CASES(IPC) | 370 | 370 | 51 | 0 |
| 3 | CRIMINAL ADMISSION CASES | 370 | 370 | 57 | 0 |
| 4 | DOMESTIC VIOLENCE CASES | 12 | 12 | 3 | 0 |
| 5 | STC NI ACT | 32 | 32 | 4 | 0 |
| 6 | SUMMARY TRIAL CASES | 1500 | 1500 | 1123 | 0 |
| | TOTAL | 2444 | 2444 | 1326 | 0 |
| | PLC - CIVIL CASES | | | | |
| 1 | BANK RECOVERY CASES | 10 | 10 | 8 | 14,68,000 |
| | TOTAL | 10 | 10 | 8 | 14,68,000 |
| | GRAND TOTAL | 2454 | 2454 | 1334 | 14,68,000 |

బోథ్ సివిల్ కోర్టు లోశనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధి లోని సుమారు 1326 కేసులు పరిష్కారం చేసినట్లు,బ్యాంకు అదాలత్ ద్వారా 1468000 బ్యాంకు రికవరీ జరిగినట్లు, బోథ్ జడ్జి కుంభ సందీప్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమం వల్ల కక్షిదారులడబ్బు,సమయం,ఆదా అవుతుందన్నారు.కాన ప్రజలు లోక్ అదాలత్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఆకపెల్లి లక్ష్మణ్కు కన్నీటి వీడ్కోలు



- అంతక్రియల్లో పడేమోసిన ఆడే గజేందర్
- లక్ష్మణ్ మృతి పార్టీకి తీరని లోటు

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (డిడి 9 వార్త న్యూస్)**

డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆకపెల్లి లక్ష్మణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో ఆయన అంతక్రియలు విషాద వాతావరణంలో నిర్వహించ బడ్డాయి. ఈ అంతక్రియల్లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు లక్ష్మ రెడ్డి పాల్గొని, పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నియోజకవర్గం ఇంచార్జ్ అడే గజేందర్ మాట్లాడుతూ, లక్ష్మణ్ వారి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై పనిచేసిన నాయకుడిగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, లక్ష్మణ్ కి చివరి వీడ్కోలు పలికారు

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఎన్నికైన పసుల చంటి గారికి ఆత్మీయ సన్మానము



**బోథ్,మార్చి28(డిడి 9వార్త ):**

ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఎన్నికైన పసుల చంటి గారికి వార్డు సభ్యులు షేక్ షాకీర్ గారి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.

ఆదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ .కాంగ్రెస్ పార్టీ జెండాని మోసి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకి జిల్లా కార్యవర్గంలో చోటు ఇచ్చి కార్యకర్తల కష్టానికి తగిన గౌరవం ఇచ్చారని. ఇందుకు బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ గారు, మాజీ ఎంపీ సోయం బాపురావు గారు సహకరించారని తెలుపుతూ,,పార్టీని నమ్ముకుని పార్టీ సిద్ధాంతాలతో ముందుకు నడిచే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ గుర్తించి తగిన పదవులతో చోటు కల్పిస్తుందని తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ రజియా బేగం, వార్డు సభ్యులు తిరుపతి, సంతోష్ గిరిజ బాయ్, కాంగ్రెస్ నాయకులు కౌసర్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ అంటే అంత వివక్ష నా

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి 9 వార్త న్యూస్ )**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నేలా లక్ష్మణ్ ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వానికి అదిలాబాద్ ఎయిర్పోర్ట్ మంజూరు గురించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేయలేదని ఆ శాఖ మంత్రి పార్లమెంట్లోని చెప్పడం విడ్డూరంగాను విస్మయం కలిగించిందని ఆదిలాబాద్ అంటే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి ఇంత వివక్షన అని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నేల లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారమైన ఇచ్చోడలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు కనీసం రైలు సౌకర్యం లేదని విమానం వస్తుందని జిల్లా ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం ఎన్నో ఏళ్లుగా చెబుతున్న అవి వట్టి మాటలుగా రుజువయ్యాయని అన్నారు. గత బి ఆర్ ఎస్ నేటి బీజేపీ కాంగ్రెస్ సీఎంలు మంత్రులుఎంపీలు వాళ్ల వాళ్ల జిల్లాలను మాత్రమే అభివృద్ధి చేయించుకున్నారు తప్ప విద్యా వైద్యం ఉపాధి రంగాలలో పూర్తిగా వెనుకబడిన అదిలాబాదును మాత్రం పట్టించుకోలేదని వాపోయారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం స్పందించి సంయుక్తంగా ఆదిలాబాద్ ఆర్మూర్ రైల్వే లైన్ ఎయిర్పోర్ట్ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కడా లేనివిధంగా



ప్రభుత్వ భూమి ఏర్పోర్ట్ కోసం అట్లాగే రైల్వేకు అన్ని సౌకర్యాలు సర్వేలు పూర్తయిన కూడా ఏండ్లు గడిచిన అధికారంలో జిల్లా ఎంపీలు ఎమ్మెల్యేలు గట్టిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. దళిత గిరిజనులు వెనుకబడ్డ పేద బీసీలు ఉన్న ఆదిలాబాద్ జిల్లా దేశంలోని అత్యంత వెనుకబడిందని దీనికి కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలేనని విమర్శించారు. ఇకనైనా జిల్లాను ఆధునికంగా అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

# పిప్పిరిలో ఏప్రిల్ 6న ముఖ్య మంత్రి భారీ బహిరంగ సభ

**ఆదిలాబాద్, మార్చి : 28 (డిడి9వార్త ప్రతినిధి ):-**

పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తి, 99 రోజుల ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహణ ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర ఉన్నత అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఇచ్చిన హామీల అమలు చేసే పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశ, నిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్న 99 రోజుల 'ప్రజాపాలన' ఉత్సవాలలో భాగంగా మరియు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బలమైన పునాది వేసిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని పిప్పిరి గ్రామంలో ఏప్రిల్ 6న

నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు అధికారులు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. శనివారం అసెంబ్లీ కమిటీ హాల్లో రాష్ట్ర ఉన్నత అధికారులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లతో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించి, అధికారులకు దిశ, నిర్దేశం చేశారు.

"ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. మూడేళ్ల క్రితం తాను చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర పిప్పిరి గ్రామం నుంచే ప్రారంభమైందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాట ఇస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. అందుకే ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా, పాదయాత్ర సమయంలో కొన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పత్రాలను అందజేస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 6న ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి బాసరకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం అక్కడ జరిగే కార్యక్రమంలో పాల్గొని, మధ్యాహ్నం 2 గంటలకు పిప్పిరి గ్రామానికి చేరుకుని బహిరంగ సభలో ప్రసంగిస్తారని ఆయన వివరించారు. " రాష్ట్రంలో '99 రోజుల ప్రజాపాలన ఉత్సవాలు' ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే గ్రామసభల నిర్వహణతో పాటు, ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను పిప్పిరిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. "అని తెలిపారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను, గత బీఆర్ఎస్ ప్రభుత్వం 'ధరణి' పోర్టల్ ద్వారా ప్రొహిబిషన్ (నిషేధిత) జాబితాలో చేర్చిందని, దీనివల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర సందర్భంగా తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన గుర్తుచేశారు. ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాటి సీఎల్పీ నేతగా తాను కలిసి.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులను వేధిస్తున్న ధరణిని రద్దు చేసి, పారదర్శకమైన వ్యవస్థను తెస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆ మాట ప్రకారమే అధికారంలోకి రాగానే 'భూభారతి' చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం అసైన్డ్ భూములను 'పార్ట్-బి'లో పెట్టి రైతులకు హక్కులు లేకుండా చేసిందని, కానీ తమ ప్రభుత్వం చట్టబద్ధంగా వారి హక్కులను కాపాడుతుందని స్పష్టం చేస్తూ, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు సూచించారు.

2004లో జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా ఆడ వద్ద కొమరం భీమ్ ప్రాజెక్టు పనులు ప్రారంభమైనప్పటికీ, గత పది ఏళ్లుగా కాలువల నిర్మాణం పూర్తికాకపోవడంతో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, కుడి మరియు ఎడమ కాలువలను వెంటనే పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే చికుమాను, పులిమడుగు, కుప్టీ త్రివేణి సంగమం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రస్తుత స్థితిగతులపై వివరాలు ఆరా తీశారు.

గిరిజనుల అభ్యున్నతి కోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకం ద్వారా సాగును ప్రోత్సహించాలని సూచించారు. గిరిజన మహిళలు స్వయం ఉపాధిలో రాణించేలా వారికి వడ్డీ లేని రుణాలు అందిస్తూ తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

గతంలో పాదయాత్ర సందర్భంగా కేస్లాపూర్ లోని నాగోబా దేవాలయాన్ని సందర్శించినప్పుడు, మెస్రం వంశీయులు తమ సమస్యలను వివరించి ఆలయ అభివృద్ధిని కోరిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆలయ అభివృద్ధి కోసం నిధులు కేటాయించామని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని స్పష్టం చేశారు. అదే విధంగా, ఈ ఏడాది జూన్ 2 నుండి ప్రారంభించబోయే నూతన పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు.

ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అయితే పాదయాత్రలో చాలామంది పేదలు ఇళ్ల కోసం విన్నవించుకున్నారని గుర్తు చేశారు. ఏజెన్సీ మరియు గిరిజన ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇళ్ల సంఖ్య కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చినా వాటిని స్వీకరించాలని, అర్హులందరికీ ఇళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారులు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు, శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజా పాలన 99 రోజుల ఉత్సవాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆనాటి సీఎల్పీ నేత ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిప్పిరి గ్రామం నుంచి చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 6న నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి హాజరవుతున్న బహిరంగ సభకు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చట్టబద్ధంగా ఉన్న వాటిని పరిష్కరించాలని, సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా వారికి మంజూరు పత్రాలను అందించే విధంగా చూడాలన్నారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, వెడమ బొజ్జు, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉప్పల్, ఎడ్యుకేషన్ సెక్రెటరీ యోగితారాణా, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా కలెక్టర్ హరిత, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు ఉన్నవారికి శుభవార్త

**బజార్హత్నూర్, మార్చి 28(డిడి 9వార్త న్యూస్ ):**

రేషన్ కార్డు లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఏప్రిల్ నెలలోనే ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది.

ప్రస్తుతం భారత ఆహార సంస్థ (FCI) గోదాముల్లో బియ్యం నిల్వలు భారీగా పేరుకుపోవడంతో, రాబోయే కొత్త ధాన్యానికి చోటు కల్పించేందుకు ప్రభుత్వం ఈ కీలక అడుగు వేసింది.

ప్రస్తుతం నెలకు ఒక్కో వ్యక్తికి 6 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నారు. మూడు నెలల కోటా కలిపి ఏప్రిల్లో ఒక్కో వ్యక్తికి 18 కిలోల బియ్యం అందుతాయి. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులుంటే 72 కిలోలు, ఐదుగురు సభ్యులుంటే ఏకంగా 90 కిలోల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తారు. గత సీజన్లకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (CMR) భారీగా చేరడం, త్వరలో యాసంగి ధాన్య సేకరణ ప్రారంభం కానుండటంతో గోదాములను ఖాళీ చేయడం అత్యవసరంగా మారింది. మూడు నెలల కోటాను ఒకేసారి అందించేందుకు వీలుగా పౌరసరఫరాల శాఖ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తోంది. లబ్ధిదారులు ఒకేసారి వేలిముద్ర వేయాలా లేక మూడుసార్లు వేయాలా అనే సాంకేతిక అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.05 కోట్ల రేషన్ కార్డుల పరిధిలోని 3.40 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. ఇందుకోసం సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సిద్ధం చేస్తున్నారు. ఏప్రిల్ 1 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పంపిణీ ప్రారంభించాలని యోచిస్తున్నారు.



# బీర్కూర్ మండలంలో హనుమాన్ స్వాములకు భిక్ష కార్యక్రమం

- యువ నాయకుడు మియాపూర్ శశికాంత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహణ

**బీర్కూర్, మర్చి 28(డిడి9 వార్త):**

బీర్కూర్ మండల కేంద్రంలో హనుమాన్ స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని బీర్కూర్‌కు చెందిన యువ నాయకుడు మియాపూర్ శశికాంత్ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తి భావంతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన హనుమాన్ స్వాములకు ప్రత్యేకంగా భిక్షను సమర్పించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. భక్తులు స్వాములకు భిక్షగా అన్నపానాలు, పండ్లు, ప్రసాదాలను అందించి తమ భక్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో



పాల్గొన్న స్వాములు భజనలు చేస్తూ భక్తి గీతాలతో ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాములకు భిక్ష సమర్పించి సేవచేశారు. భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కార్యక్రమాన్ని నిర్వహించిన యువ నాయకుడు మియాపూర్ శశికాంత్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం భక్తి భావంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. హనుమాన్ స్వాముల ఆశీర్వాదాలతో గ్రామం అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల హనుమాన్ స్వాములు, భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం భక్తి భావంతో, క్రమశిక్షణతో కొనసాగింది.

# ఏప్రిల్ 6 వ తేదీ లోపు జర్నలి

## స్టుల అక్రెడిటేషన్కు దరఖాస్తు గడువు.

**ఆదిలాబాద్ ,(డిడి 9వార్త ప్రతినిధి ):-**



తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డుల కోసం ఏప్రిల్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక సూచించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె పలు వివరాలు వెల్లడించారు.జర్నలిస్టులు తమ యాజమాన్యాల నుంచి పొందిన సిఫార్సు లేఖతో పాటు అవసరమైన పేపర్ కటింగులు విద్యార్హతల సర్టిఫికెట్లు ఇండిపెండెంట్ జర్నలిస్టులు కటింగ్లతో పాటు సంబంధిత ఎడిటర్ పత్రికకు వార్తలు రాసినట్లు ధ్రువీకరించే లేఖ సంబంధిత అర్హత పత్రాలను జత చేయడంతో పాటు తాము వేరే ఇతర వృత్తులలో అనగా సొసైటీ చైర్మన్, డైరెక్టర్ ప్రభుత్వ ఉద్యోగం, న్యాయవాద వృత్తి, సర్పంచ్ తదితర ఇతరత్రా ఏ పదపదవుల్లో కొనసాగడం లేదని సెల్ఫ్ డిక్లరేషన్ జతచేసి హార్డ్ కాపీని సంబంధిత డిపిఆర్ఓకార్యాలయాలలో అంద జేయాలని, అప్లికేషన్ను పూర్తి చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని తెలి

పారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు. తప్పుడు

సమాచారం ఇచ్చిన వారిపై సంబంధిత అధికారులకు కఠిన చర్యలకై ఆదేశాలు ఇవ్వనున్నట్లు స్పెషల్ కమిషనర్ వెల్లడించారు.ఇప్పటికే రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ రెండుసార్లు సమావేశమై జీఓ అమలు, విధి విధానాలపైచర్చించిందని, అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను సమీక్షిస్తూ, అర్హత ప్రమాణాలు పూర్తి చేసిన జర్నలిస్టులకు కార్డులు జారీచేసేచర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

---

## రాజీ మార్గమే రాజా మార్గం

## జాతీయ లోక్ అదాలత్లో 50కి పైగా కేసుల పరిష్కారం




**స్పెషల్ మొబైల్ జడ్జి బి. దీక్ష**

కామారెడ్డి, మర్చి 28(డిడి9 వార్త):కామారెడ్డి జిల్లా ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం కామారెడ్డిలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా స్పెషల్ మొబైల్ కోర్టు అడిషనల్ జెసీజే/స్పెషల్ మొబైల్ జడ్జి బి. దీక్ష మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీపడదగ్గ సివిల్, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్, మోటార్ వాహన ప్రమాద బీమా వంటి కేసులను ఇరువర్గాల అంగీకారంతో పరిష్కరించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ మొబైల్ కోర్టు ద్వారా సుమారు 50కి పైగా కేసులు పరిష్కరించబడినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మొబైల్ కోర్టు లోక్ అదాలత్ బెంచ్ సభ్యులు న్యాయవాది ఎం.ఏ. సలీం మాట్లాడుతూ, కోర్టు పరిధిలో ఉన్న రాజీపడగల సివిల్ కేసులు, కాంపౌండింగ్ క్రిమినల్ కేసులు వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా సులభంగా, ఎటువంటి కోర్టు ఖర్చులు లేకుండా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కాబట్టి కక్షిదారులు, దరఖాస్తుదారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు న్యాయవాదులు ఎం.ఏ. సలీం, సి.హెచ్. మురళి, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కక్షిదారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

---

## తెలంగాణ క్రీడా స్పోర్ట్స్ స్కూల్స్లో 4వ తరగతి ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహణ

**కామారెడ్డి, మర్చి 28(డిడి9 వార్త):**

వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (ఎస్ఏటిజి), హైదరాబాద్, తెలంగాణ క్రీడా స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో శనివారం (28-03-2026) కామారెడ్డి జిల్లాలోని ఇందిరా గాంధీ స్టేడియంలో తెలంగాణ క్రీడా స్పోర్ట్స్ స్కూల్స్లో నాల్గవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి సెలెక్షన్స్ నిర్వహించారు.జిల్లా యువజన, క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికల ప్రక్రియలో విద్యార్థులకు 9 విభాగాల్లో శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలోని 25 మండలాల నుంచి సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ ఎంపికల్లో రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం 10 మంది విద్యార్థులు, 10 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు.

ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ సెక్రటరీ హీరాలాల్, కామారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మాజీ ఎస్జీఎఫ్ సెక్రటరీ పి. వెంకట్, నాయబ్ రసూల్, క్రీడా స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కార్యక్రమ నిర్వహణలో సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులు సాయి మౌర్య,వై. నర్సింహారెడ్డి,నరేష్ రెడ్డి,అనిల్ కుమార్, లక్ష్మణ్ రాథోడ్,పి. అశోక్,కేసురేష్,జె. మోహన్ రెడ్డి, బాణాల భాస్కర్ రెడ్డి,బి. అరుణ,కే. స్వప్న,ఎం. విజయలక్ష్మి ,బి. రేణుక,పి. సంజీవులు మరియు జిల్లా యువజన, క్రీడల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




---

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్టీసీ సమస్యల పై ఆదిలా

- **బాద్,నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ప్రజా ప్రతినిధుల ముఖాముఖి సమావేశం..**
- **అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**
**- మంత్రి పొన్నం ప్రభాకర్**

**ఆదిలాబాద్, ( డిడి 9వార్త ప్రతినిధి )**

మహా లక్ష్మీ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండడంతో నియోజ కవర్గాల వారిగా కావాల్సిన మౌలిక సదుపాయాలు, కొత్త బస్సులు, బస్ స్టేషన్ ల అభివృద్ధి , కొత్త రూట్లు,బస్ డిపో ల అవసరాల పై మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల ప్రజా ప్రతినిధులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో కలిసి ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నారు. మూడవ రోజు అదిలాబాద్ ,కరీంనగర్ , ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులతో అసెంబ్లీ కమిటీ హాల్ -1 లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు..చెన్నూరు నియోజకవర్గంలో బస్ స్టేషన్ అభివృద్ధి తో పాటు కొత్త రూట్ లలో బస్సులు నడిపించాలని మంత్రి వివేక్ వెంకట్ స్వామి సూచించారు. సింగరేణి ఏరియా లో కార్మికులకు ఇబ్బందులు లేకుండా గతంలో నడిచిన రూట్లతో పాటు అదనపు రూట్ లలో నడిపించాలని కోరారు.

ఖానాపూర్ నియోజకవర్గంలో జగిత్యాల నుండి కడెం బస్సులు నడిపించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సూచించారు. ఆదిలాబాద్ , కరీంనగర్ , హైదరాబాద్ కి బస్సులు పెంచాలన్నారు. ఉట్నూరు ఆదిలాబాద్ మధ్య బస్సులు నడిపించాలని ఉట్నూరు ఆర్టీసీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. నిజాం కాలంలో నిర్మించిన ఆసిఫాబాద్ పురాతన బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మి విజ్ఞప్తి చేశారు. బస్ స్టేషన్ లో ఫ్లాట్ ఫాం సంఖ్య పెంచాలని కోరారు.

5 పల్లె వెలుగు బస్సులు గ్రామాలకు నడపాలని కోరారు. నియోజకవర్గం నుండివే ములవాడ ,కొండగట్టు కి ప్రత్యేక బస్సులు నడపాలని కోరారు. ఆర్టీసీ పెట్రోల్ బంకు ప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. బోథ్ ప్రాంతంలో ఇచ్చోడ నుంచి సొనాల మీదుగా బోథ్ వరకు చాలా రూట్ లలో బస్సులు బంద్ అయ్యాయని, కొత్త రూట్ లలో బస్సులు నడిపించాలని కోరారు.నిర్మల్ నుంచి ఇచ్చోడ, బజార్ హత్నూర్ వరకు డే &నైట్ బస్సులు వేయాలని, ఇచ్చోడ బస్ స్టేషన్ 18 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉందని దానిని అభివృద్ధి చేయాలని కోరారు.ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ, ఇచ్చోడ, మీదుగా బజార్ హత్నూర్ వరకు ఉట్నూర్ డిపో బసు, సిరికొండ ,తలైగూడ , కరంజీ , నిగ్నె , వధురు , కుంతల మీదుగా బస్సులు నడపాలని సూచించారు.ఆదిలాబాద్ నుంచి గుడి హత్నూర్, ఇచ్చోడ, దేగాం, జాతర్ల, బజార్ హత్నూర్, సొనాల, బోథ్ మీదుగా కొత్త హైదరాబాద్ బస్ ప్రవేశ పెట్టాలనిసూచించారు.సొనాలలో కొత్త బస్సు స్టేషన్ మంజూరు చేయాలని తెలిపారు.

2027 జూన్ లో పుష్కరాలు సమీపిస్తుండటంతో బాసర లో బస్ స్టేషన్ ఆధునీకరించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ విజ్ఞప్తి చేశారు.ఫ్లాట్ ఫామ్ పెంచాలని ,టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. ఉబెర్ బస్ స్టేషన్ లో సీసీ వేయాలని కోరారు. భైంసా నుండి పోఫ్రాద్ బస్సులు నడపాలన్నారు. సిర్పూర్ కాగజ్ నగర్ లో బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని రోడ్లతో సంబంధం లేకుండా మారుమూల ప్రాంతాల్లో బస్సులు నడపాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ విజ్ఞప్తి చేశారు.

మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల వారిగా మంత్రులు ,ఎమ్మెల్యేలు ఇచ్చిన వినతులు స్వీకరించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అన్ని జిల్లాలో నియోజకవర్గాల వారిగా ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని బస్ స్టేషన్లలో టాయిలెట్స్ , మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. బస్ స్టేషన్ అభివృద్ధిలో ఆర్టీసీ తో ఎమ్మెల్యేలు తమ ఫండ్స్ ద్వారా సహకరించాలని కోరారు. కొత్త వస్తున్న బస్సులు ఎక్కడెక్కడ అవసరాలు ఉన్నాయి అక్కడకి పంపిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కొత్త రూటులో బస్సులు పంపించడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులతో లు ఆర్టీసీ అధికారులు ప్రజాసంబంధాలు కలిగి ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వహిస్తే ఆ చర్యలు తప్పవని హెచ్చరించారు.


సమీక్షా సమావేశంలో కరీంనగర్ ఆదిలాబాద్ , ఖమ్మం ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, డా,, సంజయ్ కుమార్,కౌశిక్ రెడ్డి ,మేడిపల్లి సత్యం, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, విజయ రమణ రావు , వెడ్మా బొజ్జు,కోవా లక్ష్మీ ,అనిల్ జాదవ్ , రామారావు పటేల్ ,పాల్వాయి హరీష్ బాబు ,పాయం వెంకటేశ్వర్లు ,రాందాస్ నాయక్ , జారే ఆది నారాయణ, కోరం కనకయ్య ,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడి లు , ఆర్ఎం లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

---

## బజార్హత్నూర్ మండల కేంద్రంలో సహకార బ్యాంకు ఏర్పాటు చేయాలని అఖిలపక్ష రైతుల వినతి

**బజార్హత్నూర్, (డిడి 9వార్తన్యూస్ ):-**

ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ ప్రాథమిక సహకార సంఘం (పిఏసిఎస్)లో శనివారం రోజు పర్సన్ ఇంచార్జి సంతోష్ అధ్వర్యంలో ప్రాథమిక సహకార సంఘం సాధారణ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పిఏసిఎస్ పూర్వ సభ్యులు,బజార్హత్నూర్ మండల రైతులు పలు విషయాలు చర్చిస్తూ పర్సన్ ఇంచార్జి ముందు ఉంచారు. ప్రదానంగా రైతులకు ఇబ్బందులని దృష్టిలో ఉంచుకొని బజార్హత్నూర్ మండల కేంద్రంలో ఒక సహకార బ్యాంక్ ఏర్పాటు చేయాలని అఖిలపక్ష రైతులు కోరారు. అదే విదంగా మొక్క జొన్న, జొన్న, శనగ, తదితర రబీ పంటలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.గతంలోని యాసంగి పంటలు జొన్న, మొక్క జొన్న, శనగ, ధనియాలు తదితరా లని రైతులు ఇక్కడే అమ్ము కొనునట్లు మార్కుఫెడ్ ద్వారా అవకాశం ఉండేది. ప్రస్తుతం అలాగే అవకాశం కల్పించాలని కోరారు. మినీ మార్కెట్ కేంద్రం అవసరం అని తెలిపారు.ఈ




సమావేశంలోపర్సన్ ఇంచార్జి ఇంచార్జి సంతోష్, మాజీ జడ్పీటీసీ కొత్త శంకర్, లక్కం శంకర్, చట్లవినీల్ కుమార్,సూది నంది న ర్సయ్య, బాల గోవింద్, దుబ్బుల చంద్ర శేకర్,గాండ్ల రాజు, చట్లసుభాష్,మహేందర్,చట్ల రాము వివిధ గ్రామాల నుంచి వచ్చినపలు వురురైతులు తదితరులు పాల్గొన్నారు.

---

## కల్లూర్ లో అంగరంగ వైభవంగా మూడవరోజు హరినామ సప్తహ



**నిజామాబాద్ పోతంగల్ మార్చ్ 28 (డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కల్లూర్ గ్రామంలో అఖండ హరినామ సప్తహ మహోత్సవాలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ప్రవచనంలో హ.భా.పా. శ్రీమతి అనసూయ రెడ్డి బాల్మికర్ భక్తులను మంత్రముగ్ధులను చేశారు. నేటి యువత సనాతన ధర్మం చూపిన బాటలో నడవాలని, చిన్నతనం నుంచే పిల్లలకు ధర్మం, క్రమశిక్షణ పట్ల అవగాహన కల్పించాలని ఆమె పిలుపునిచ్చారు.సామూహిక భజనలు, నామ సంకీర్తనల ద్వారా గ్రామంలో సాత్విక శక్తి పెరుగుతుందని, మనస్సు నిర్మలమవుతుందని వివరించారు. మాలధారణ అనేది కేవలం బాహ్య రూపం కాదని, అది ఒక నియమబద్ధమైన జీవన శైలికి నిదర్శనమని గుర్తు చేశారు. భారతీయ సంస్కృతి రక్షణలో ఛత్రపతి శివాజీ మహారాజ్ పోషించిన పాత్రను, శ్రీరామ చంద్రుని ధర్మనిరతిని ఉదాహరణలుగా చెబుతూ భక్తులలో ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపారు. కల్లూర్ గ్రామమంతా హరినామ స్మరణతో భక్తి పారవశ్యంలో మునిగి తేలింది.

---

## చేతనానగర్ గ్రామంలో కొత్త గ్రామపంచాయతీ పనులు ప్రారంభం

- **గ్రామ సర్పంచ్ కుర్వాడే కాంత సునీల్ ఆధ్వర్యంలో బోర్ ఏర్పాటు – నీటి సమస్యకు పరిష్కారం**

**నిజామాబాద్ జిల్లా, పోతంగల్ 28(డిడి9 వార్త):**

మండలంలోని చేతనానగర్ గ్రామంలో కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

ఎండాకాలంలో గ్రామానికి నీటి కొరత రాకుండా ముందస్తు చర్యగా కొత్త బోర్ వేయించి గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీకి సంబంధించిన కొత్త పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుర్వాడే కాంత సునీల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదవ్ రావు,



వార్డు సభ్యులు సావిత్రి, నరసింహులు, లక్ష్మణ్, పులి జ్యోతి, సాయిలు, నక్కేవర్ రాజాబాయి, నెమలి హనుమంతు పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు దేవునాలే గంగుబాయి, మక్కయ్య, సంజు, గోదావరి, జనబాయి తదితరులు హాజరయ్యారు.

---

## కోటగిరీలో కుస్తీ పోటీలు లాస్ట్ ఫైనల్ కుస్తీ 2000

**నిజామాబాద్ కోటగిరి/(డిడి9 వార్త):**

నిజామబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని వినయ్ నగర్ కాలనీలో, శ్రీరామనవమి, సందర్భంగా, ప్రతి సంవత్సరం లాగే గ్రామస్తులంతా కలిసి, కుస్తీ పోటీలు, నిర్మి హించడం జరిగింది వివిధ పట్టణాలు, వివిధ రాష్ట్రాలు వివిధ మండలాల నుంచి వచ్చిన కుస్తీ వీరులు కుస్తీలో తలపడ్డారు. గెలిచిన కుస్తీ వీరులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇలాంటి, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రత ప్రవేశ భాగంగా కోటగిరీ ఎస్సై సునీల్ పోలీసులు కట్టదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగింది ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కుస్తీ పోటీలను. తిలికించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు. అదేవిధంగా



ప్రముఖులు తెల్ల రవి యువసేన, విలేకరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

---

## కారెగాంలో పశువులకు ఉచిత టీకాలు పంపిణీ

**నిజామాబాద్ పోతంగల్ మార్చ్ 28:(డిడి9 వార్త):**



నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కారేగాం గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశు వైద్య పశు సంవర్ధక కోటగిరి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ సునీల్ అధ్యక్షతన గ్రామంలో పశువులకు గాలి కుంట వ్యాధి నిరోధక ఉచిత టీకాలను పంపిణీ చేశారు.ఆవు,గేదె జాతి 3 నెలల పై బడిన పశువులకు 102 అవు గేదెలను ఉచిత టీకాలు వేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీల్,ఉప సర్పంచ్ సతీశ్,సిబ్బంది సుధీర్ గౌడ్,అటెండర్లు లక్ష్మీ,భూమేష్,భాస్కర్,సతీశ్,గోపాల మిత్ర రియాజ్,పశుమిత్ర రాజేశ్,పశు పెంపకందార్లు పాల్గొన్నారు.

# ఒక సీసీటీవీ కెమెరా 100 మందితో సమానం

- నిర్విరామంగా విధులు నిర్వహించేది సీసీటీవీ కెమెరా
- ఇచ్చోడ మండలం బోరిగం గ్రామం నందు ఐదు కెమెరాల ప్రారంభం.
- తమ గ్రామ భద్రతలో భాగస్వామ్యులైన గ్రామ పెద్దలు.
- ఇచ్చోడ ఎస్హెచ్ఓ బండారి రాజు

**ఇచ్చోడ, మర్చి 28(డిడి9 వార్త):**

ప్రజల భద్రతలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తున్న ఈ కాలంలో, సీసీటీవీ కెమెరాలు నేర నియంత్రణలో సమర్థవంతమైన సాధనంగా నిలుస్తున్నాయని ఇచ్చోడ ఎస్హెచ్ఓ బండారి రాజు తెలిపారు. "ఒక సీసీటీవీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం" అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇచ్చోడ మండలం బోరిగం గ్రామంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజల సహకారంతో ఐదు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కెమెరాలు గ్రామంలోని ముఖ్య ప్రదేశాల్లో ఏర్పాటు చేయబడగా, ఇవి 24 గంటలపాటు నిర్విరామంగా పర్యవేక్షణ చేస్తూ గ్రామంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంలో కీలకంగా ఉపయోగపడతాయి. ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ బండారి రాజు మాట్లాడుతూ, సీసీటీవీ కెమెరాలు కేవలం నేరాలను గుర్తించడమే కాకుండా, నేరాలను ముందుగానే నివారించడంలో కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. గ్రామంలో కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు, ఇతర నేరాలు తగ్గుముఖం పడతాయని, ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుందని అన్నారు. గ్రామ భద్రత కోసం ముందుకు వచ్చి సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ పెద్దలు, యువతను ఆయన అభినందించారు. ఇతర గ్రామాలు కూడా ఇదే విధంగా ముందుకు వచ్చి తమ గ్రామాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీసు శాఖతో ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే నేరాలను పూర్తిగా నియంత్రించవచ్చని, భద్రమైన సమాజ నిర్మాణానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**జుక్కల్, మర్చి 28(డిడి9 వార్త)**

జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండలం పరిధిలోని శివారులో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి, భవన నిర్మాణం, గ్రౌండింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, వేగవంతంగా కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన ఉత్తమ విద్యా వాతావరణం కల్పించే విధంగా స్కూల్ నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ అధికారి అశోక్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రాజు, ఎంఆర్ఓ, ఎంపీడీఓ, సంబంధిత శాఖల అధికారులు మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.





# తక్కువ బరువుతో గుడ్లు సరఫరా అయితే కఠిన చర్యలు






- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**జుక్కల్, మర్చి 28(డిడి9 వార్త):**

మద్నూర్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్కూల్‌లోని స్టోర్ రూమ్‌ను పరిశీలించిన ఆయన, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ముఖ్యంగా గుడ్ల పరిమాణం, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్వయంగా గుడ్లను తూకం వేసి వాటి బరువును పరిశీలించారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా గుడ్ల బరువు ఉందో లేదో తనిఖీ చేస్తూ, తక్కువ బరువుతో సరఫరా అవుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా తక్కువ బరువుతో గుడ్లు సరఫరా అయితే సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సరఫరాలో నాణ్యత లోపాలు ఉంటే గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం మరియు వసతులపై ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. స్కూల్‌లో శుభ్రత, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రాజు, డీసీఓ రామ్మోహన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.










## గృహ జాబితా, గృహ గణనకు అధికారులకు ప్రత్యేక శిక్షణ

**కామారెడ్డి, మర్చి 28(డిడి9 వార్త):**

జిల్లాలో సెన్సస్-2027కు సంబంధించిన పనుల నిర్వహణలో భాగంగా అదనపు కలెక్టర్ విక్టర్ (రెవెన్యూ) ఆధ్వర్యంలో ఫీల్డ్ ట్రైనర్స్‌కు లెవల్-1 శిక్షణా కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం మార్చి 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు నిర్వహించబడుతుంది. ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ ఆదేశాల మేరకు సెన్సస్-2027లో భాగమైన దశ-1 గృహ జాబితా మరియు గృహ గణన (హెచ్.ఎల్.వో) కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లాలోని ఫీల్డ్ ట్రైనర్స్‌కు శిక్షణ ఇవ్వబడుతోంది. ఈ కార్యక్రమం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించబడింది.హైదరాబాద్‌లోని తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టరేట్ డైరెక్టర్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గృహ జాబితా మరియు గృహ గణన కార్యక్రమం 2026 మే 11 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో, జనాభా గణన 2027 పనులకు కేటాయించిన అధికారులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వబడుతున్నదని అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఫీల్డ్ ట్రైనర్స్‌కు లెవల్-1 శిక్షణా కార్యక్రమం మార్చి 28 నుంచి 30 వరకు ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు ఈ శిక్షణ కొనసాగుతుందని వెల్లడించారు.





## బజార్ హత్నూర్ పశువైద్యశాలలో పశువులకు ఉచిత గాలికుంటూ టీకాలు.

**బజార్హత్నూర్, మార్చి 28(డిడి 9వార్త):-**


ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని పశు వైద్య శాలలో శనివారం రోజు పశువైద్యశాఖ అధికారులు పశువులకు ఉచిత గాలి కుంటు( FMD )నివారణటీకాల వేశారు ఈ పశువైద్య శిబిరములో గ్రామ సర్పంచ్ పరచ సాయన్న,మండల పశువైద్యులు డాక్టర్ పర్వేజ్అహ్మద్,పశు వైద్య సిబ్బంది జాడే మారుతి, దుర్గాజీ, సుధాకర్,జగన్నాథ్, పలువురు రైతులు పాల్గొన్నారు.



## పోతంగల్ నుండి కొండగట్టుకు మహాపాదయాత్ర

**నిజామాబాద్ పోతాంగల్ మార్చ్ 28(డిడి9 వార్త):**

నిజాంబాద్ జిల్లా, పోతంగల్ మండల కేంద్రంలోని, పోతంగల్ గ్రామం నుండి కొండగట్టుకు మహా పాదయాత్రగా వెళ్తున్న స్వాములు, గత 15 సంవత్సరాల నుండి వెళ్తున్నాము అని తెలిపారు పాదయాత్ర వెళుతున్న స్వాములు, భూమయ్య గురుస్వామి, దత్త , సాయిరాం, రామ్, లాలు, శంకర్, లవన్, శశాంక్, నితిన్, సాయి , సాయిరాం, రాములు, సంజు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. కొండగట్టు వెళ్తున్న స్వాములకు ఆర్థిక సాయం అందజేసిన కోనేరు శశాంక్ 10000 అందజేశారు . ఈ కార్యక్రమంలో పబ్బ శేఖర్, టీవీ లక్ష్మణ్ పటేల్, గురుస్వామి గంటల రవి, గురు స్వామి భూమయ్య, అనిల్, లక్ష్మణ్, దత్తు, సాయిబాబా, తబలా, సాయిరాం, హనుమాన్ స్వాములు సివిల్, స్వాములు తదితరులు పాల్గొన్నారు





# పెళ్లి అప్పుడే.. చెప్పేసిన సాయి పల్లవి

[illegible]




# బ్లాక్‌బస్టర్ల కాంబో.. రిపీట్ అవుతున్న మ్యాజిక్!

[illegible]

# [illegible]

[illegible]



[illegible]



# పాపం అనన్య పాండే.. అమ్మడిని ఆదుకునేది అతడేనా?

[illegible]



# మూసీని అడ్డుకుంటే శితాండవమే

మొదటిపేజీ తరువాయి

సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలు పెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అని వివరించారు.. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారిందని దానిని మార్చాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, సిఎస్ రామకృష్ణారావు,డిజిపి శివధర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు.

విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ మాట్లాడారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా.. నన్నుకూడా రావొద్దని చెప్పారు. 'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. వి□రు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి




వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1989లో ఎన్‌డీ తివారీ, 1995లో ములాయంసింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా`ఢిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ రైల్వేను నోయిడా నుంచి కాకుండా ఢిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం అన్నారు. ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్‌గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూకదాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక.. లఖ్‌నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. ఆయన 2017లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలుమార్లు ఆ నగరంలో పర్యటించారు. ఆ తర్వాత 2022లో రెండోసారి సీఎంగా గెలిచారు. 2027లో మరో దఫా ఎన్నికలకు వెళ్లనున్నారు. ఇకపోతే పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని మోదీ అన్నారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందన్నారు. ఈ సంఘర్షణ కారణంగా.. ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందన్నారు. ప్రతి దేశం ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. దీనినుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు, రైతులపై యుద్ధ భారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సంక్షోభ సమయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో అభివృద్ధి కొనసాగుతోందన్నారు. ఇక, ఇలాంటి సమయంలో ప్రజలు ఐక్యతతో ఉండాలని, ప్రశాంతతను పాటించాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోన్న ఇంధన సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ.. ఈ విషయంపై ప్రజలను భయాందోళనకు గురిచేసే తప్పుడు ప్రచారాలు చేయొద్దని రాజకీయ పార్టీలను కోరారు. తమ ప్రభుత్వ విధానాలు.. దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటాయన్నారు. నోయిడాలోని జేవర్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో రూ.11,200 కోట్లతో ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. అధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సాయంతో, 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయ రన్‌వేపై అతి పెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో`లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌నూ నిర్మించారు. కార్యక్రమంలో యూపి సిఎం యోగి, కేంద్రమంత్రి రమ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అవినీతికి కెసిఆర్ బాధ్యుడు

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆరఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపీ పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిదని అన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు గుడ్లు గుర్తుకు వస్తాయి. గాడిద గుడ్లు అంటారు. ఎన్నికలు అయిపోయాక తొండలు గుర్తుకు వస్తాయి. తొక్కుడు గుర్తుకు వస్తుందన్నారు. కాళేశ్వరం గురించి ప్రస్తావిస్తూ.. ఆ ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.. కాళేశ్వరం కూలిపోవడానికి అప్పుడున్న బీఆరఎస్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని



విమర్శించారు. రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లు కలిసే రాజకీయం చేస్తారని ఆరోపించారు.

'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకి ముఖ్యమంత్రి.. ఉత్తరాది రాష్ట్రాల నాయకుడు కాదు. ముందు మీరు ప్రకటించిన మొదలు ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి. కేంద్రం ఏమిస్తున్నదో తెలంగాణ ప్రజానీకానికి తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఖజానా పరిస్థితి బాగాలేదు.' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడతారనే ప్రచారంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ..'తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ స్థాపించే హక్కు కలిగి ఉంటారు. అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించింది. కవిత కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనను స్వాగతిస్తున్నాం' అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యయుతంగా ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు.. ప్రజలకు ఉపయోగ పడితే ఆ ఆ పార్టీలను వారు స్వాగతిస్తారన్నారు.

# పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

కానీ ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడే వారు పోలీసులు అని.. రాష్ట్రం కోసం సమాజం పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులను కేసీఆర్ ఎంతగానో గౌరవించారని అన్నారు. 40, 50 పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. కొన్ని జిల్లాలకు మాత్రమే టీఏలు, డీఏలు ఇస్తున్నారని తెలిపారు. ఏడు టీఏ బిల్లులు, మూడు సరెండర్ లీవులు, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పోలీసుల భద్రత పథకాన్ని ఒక లక్షకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కనబెట్టారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులకు ఈహెచఎస్‌ను ఇంప్లిమెంట్ చేస్తలేరని పేర్కొన్నారు. 2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని అన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే 400 కోట్ల బ్జడెట్‌ను ఎందుకు తగ్గించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. పెంచాల్సిన బ్జడెట్ ఎందుకు తగ్గించని నిలదీశారు. మా ప్రశ్నలకు మంత్రి నుంచి ఎలాంటి అస్యూరెన్స్ లేదని మండిపడ్డారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు ,కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని హరీశ్‌రావు అన్నారు. పోలీసుల టీఏలు, డీఏలు, సరెండర్ లీవులు విడుదల చేయనందుకు నిరసనగా, పోలీసుల ఆరోగ్య భద్రతా పథకంపై భరోసా ఇవ్వనందుకు నిరసనగా, పోలీసు శాఖలో ఉన్న 17వేల ఖాళీల భర్తీపై సమాధానం చెప్పనందుకు నిరసనగా, పోలీసులకు కొత్త వాహనాల విషయంలో సమాధానం చెప్పనందుకు నిరసనగా, బీసీల ఆత్మగౌరవ విషయంలో స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా, బీసీ సబ్`లాన్ నిధుల కేటాయింపుపై వైఖరి చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్ చెప్పనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు.

# తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

మొదటిపేజీ తరువాయి

రేవంత్. ఎల్బీ స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడం సహా రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి నింపుతున్నామన్న ఆయన.. వారు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. 'స్పోర్ట్స్, కల్చరల్ మీట్`2026' పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలో మంత్రి కొండా సురేఖ మొదటి బహుమతి గెలుచుకోగా.. ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాగమయి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ, నిరంతరం సమస్యల పరిష్కారం కోసం విరామం లేకుండా పని చేసేవారికి ఇది అద్భుత అవకాశం అన్నారు. ఇక్కడ అద్భుతంగా ఆడలేకపోవచ్చు గానీ, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అవుతుందన్నారు. ఈ మైదానంలో శిక్షణ పొందిన వారు మంత్రివర్గంలో ఉన్నారు. క్రికెట్‌లో దేశానికి వన్నె తెచ్చిన అజారుద్దీన్ మంత్రివర్గ సభ్యుడిగా ఉన్నారు. రంజీ క్రికెట్ ఆడిన వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారు. ఒకప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కరవైంది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని సీఎం కప్ పోటీలను నిర్వహించాం అన్నారు. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నా. క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చాం అని అన్నారు. దీనిపై ప్రతిపక్ష నాయకులు వివాదం సృష్టించే ప్రయత్నం చేశారు. మెస్సీ ఇక్కడికి వస్తే.. హైదరాబాద్ ఖ్యాతి ప్రపంచానికి తెలిసింది. ఎల్బీ స్టేడియం రాజకీయ కార్యకలాపాలకే పరిమితమైంది. దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గచ్చిబౌలి స్టేడియంను ప్రపంచ క్రీడా పోటీలు నిర్వహించేలా అభివృద్ధి చేయబోతున్నాం. బేగంపేట హాకీ క్రీడా మైదానాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. ఫుట్‌బాల్‌లో గతంలో దేశానికి మెడల్స్ తెచ్చిన వారిలో నలుగురు మన ప్రాంతానికి చెందినవారున్నారు. మళ్లీ ఆ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం దారుణం

**హైదరాబాద్,మార్చి29:**

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. బడ్జెట్‌కు సంబంధించి డిమాండ్ బుక్, అవుట్ కమ్ బడ్జెట్ బుక్ ఒకేలా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారో? సర్కస్ నడిపిస్తున్నారో అర్థం కావడం లేదంటే నిప్పులు చెరిగారు. జగదీశ్ రెడ్డి వి□డియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. డిమాండ్ బుక్స్‌లో అవుట్ కమ్ బడ్జెట్ ముద్రించారని తెలిపారు. అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి తన సొంత ఆర్థిక కారణాలపై బిజీగా ఉన్నట్లు అనిపిస్తుందని విమర్శించారు. తప్పు చేసి సరిదిద్దుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవుట్ కమ్ బ్జడెట్, ఈ ఏడాది గ్రాంట్స్ బుక్‌లు ఒకేలా ఉన్నాయని విమర్శించారు. గతంలో సాధించిన ఫలితాలు, ఈ ఏడాది గ్రాంట్స్‌పై ప్రభుత్వానికి స్పష్టత లేదని అన్నారు. డిమాండ్ బుక్, అవుట్ కమ్ బ్జడెట్ బుక్ ఒకేలా కాపీ పెస్ట్ చేశారని అన్నారు. ఉన్నది ఉన్నట్లు రెండు బుక్‌లు తయారుచేస్తే.. ప్రభుత్వం ఎలా నడుపుతున్నారని ప్రశ్నించారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లులపై ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఇది పొరపాటు కాదు నేరమే అని స్పష్టం చేశారు. తక్షణమే తప్పును సర్దుకొని సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సభలో ఇదే విషయమై మాట్లాడతానని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

- **అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదం**
- **మెట్రో విస్తరణకు మార్గం సుగమం**
- **తీర్మానం ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

హైదరాబాద్ మహానగర రవాణా వ్యవస్థలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇప్పటివరకు ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో మెట్రో రైలు ఇకపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆస్తిగా మారిపోనుంది. నగరవాసుల చిరకాల వాంఛ అయిన మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సాహసోపేతమైన అడుగు వేసింది. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో మెట్రో నెట్వర్క్‌ను భారీగా విస్తరించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రణాళికలను సిద్ధం చేసింది. అయితే ప్రస్తుతం ఫేజ్`1 ప్రైవేట్ నిర్వహణలో ఉండటం వల్ల, కొత్తగా చేపట్టబోయే ఫేజ్`2 పనులకు అనేక సాంకేతిక , చట్టపరమైన అడ్డంకులు ఎదురవు తున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన కొన్ని నిబంధనలను పరిష్కరించాలన్నా, మెట్రో విస్తరణ వేగంగా జరగాలన్నా మొత్తం నెట్వర్క్ ప్రభుత్వ ఆధీనంలో ఉండటం అత్యవసరమని ముఖ్యమంత్రి సభలో వివరించారు. అందుకే ఎల్ అండ్ టీ సంస్థ నుండి మెట్రో ఫేజ్`1ను 'హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ' ద్వారా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుందని వివరించారు. ఈ స్వాధీన ప్రక్రియతో పాటు మెట్రోను నగరం నలుమూలలా విస్తరించేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలను ఆవిష్కరించింది. ఫేజ్`2ఏ కింద సుమారు 76.4 కిలోమీటర్ల మేర కొత్త మార్గాల నిర్మాణం చేపట్టబోతుండగా, ఫేజ్`2బి కింద మరో 86.1 కిలోమీటర్ల విస్తరణ కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ఈ విస్తరణ పూర్తయితే హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. నగరంలో వేగంగా పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మెట్రో సేవలను మెరుగుపరచడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వం నేరుగా నిర్వహణ బాధ్యతలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో టిక్కెట్ ధరల నియంత్రణ, మెరుగైన సౌకర్యాలు , కొత్త మార్గాల అనుసంధానం మరింత సులభతరం కానుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఫేజ్`2 విస్తరణకు త్వరితగతిన ఆమోదం పొందేందుకు కూడా ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తానికి, మెట్రో రైలుపై ప్రభుత్వ పెత్తనం పెరగడం వల్ల సామాన్య ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని, నగరం ప్రపంచ పటంలో ఒక అత్యాధునిక రవాణా వ్యవస్థ కలిగిన మెట్రోపాలిటన్‌గా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే అసెంబ్లీలో తీర్మానాలను ఏకపక్షంగా ఆమోదించడం సరికాదని ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు. నష్టాలతో సతమతమవుతున్నామని, మెట్రో రైలు నిర్వహణ నుంచి తప్పుకొంటామని నాలుగైదేళ్లుగా ఎలఅండ్‌టీ సంస్థ చెబుతోంది. ఇదే విషయాన్ని గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లింది. సుదీర్ఘ చర్చల తర్వాత ఎలఅండ్‌టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణంతో పాటు సంస్థ ఈక్విటీ వాటా రూ.2 వేల కోట్లను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఎలఅండ్‌టీ నుంచి మెట్రో రైలును టేకోవర్ చేసిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండానే ప్రభుత్వం కార్యకలాపాలను నిర్వహించనుంది.

# మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా టిఎఫ్ జెఏ డైరీ ఆవిష్కరణ

- 2026–2027 డైరీ, ఇన్సూరెన్స్ రెన్యువల్ ఆవిష్కరణ
- జర్నలిస్టుల సంక్షేమానికి కీలక నిర్ణయాలు
- ఇన్సూరెన్స్ కవరేజ్ ₹5 లక్షల నుంచి ₹10 లక్షలకు పెంపు
- ప్రతి కుటుంబానికి (2+2) ఆరోగ్య భద్రత
- ప్రత్యేక యాక్సిడెంట్ పాలసీ ప్రవేశపెట్టిన టిఎఫ్ జెఏ
- ప్రమాదం తర్వాత బెడ్ రెస్ట్ సమయంలో ఆర్థిక సహాయం
- ప్రతి వారం ₹10,000 చొప్పన భరోసా
- జర్నలిస్టులకు ఐడి కార్డులు పంపిణీ
- టిఎఫ్ జెఏ కార్యక్రమాలకు మెగాస్టార్ ప్రశంసలు
- ₹5 లక్షల చెక్కు అందజేసిన చిరంజీవి
- సభ్యుల సంక్షేమానికి వినియోగించాలన్న సూచన
- పాల్గొన్నా ప్రెసిడెంట్ వై.జె. రాంబాబు,ప్రధాన కార్యదర్శి ప్రసాదం రఘు,
- ట్రెజరర్ నాయుడు సురేంద్ర, వారణాసి లక్ష్మీనారాయణ
- ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల సమక్షంలో ఘనంగా కార్యక్రమం



**హైదరాబాద్,మార్చి 28,(డిడి9 వార్త):** తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతి సంవత్సరం తెలుగు సంవత్సరాది సందర్భంగా జర్నలిస్టుల కోసం డైరీ విడుదల చేయడం, ఇన్సూరెన్స్ ప్లాన్‌ను రెన్యువల్ చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది.2026-2027 సంవత్సరానికి సంబంధించిన డైరీ మరియు ఇన్సూరెన్స్ రెన్యువల్‌ను మెగాస్టార్ చిరంజీవి గారి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.

ఈ ఏడాది ప్రత్యేకంగా, ప్రతి ఫిల్మ్ జర్నలిస్ట్ కుటుంబానికి (2+2) అందించే ఇన్సూరెన్స్ కవరేజీని ₹5 లక్షల నుంచి ₹10 లక్షలకు పెంచడం జరిగింది.అదేవిధంగా, ప్రమాదాల సమయంలో జర్నలిస్టులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రత్యేక యాక్సిడెంట్ పాలసీ ప్రవేశపెట్టారు.

ఏదైనా ప్రమాదం కారణంగా 2 నుంచి 12 నెలలు బెడ్ రెస్ట్ అవసరమైన పరిస్థితుల్లో, ప్రతి వారం ₹10,000 చొప్పున సహాయం అందేలా ఈ పాలసీ రూపొందించబడింది.తెలుగు ఫిల్మ్ జర్నలిస్టులకు గుర్తింపు కల్పించే విధంగా అసోసియేషన్ తరపున ఐడి కార్డులు జారీ చేయగా, వాటిని కూడా చిరంజీవి గారు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి గారు టిఎఫ్ జెఏ చేపడుతున్న కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందిస్తూ ₹5 లక్షల చెక్కును అందించి, సభ్యుల సంక్షేమానికి వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిఎఫ్ జెఏ ప్రెసిడెంట్ వై.జె. రాంబాబు, ప్రధాన కార్యదర్శి ప్రసాదం రఘు, ట్రెజరర్ నాయుడు సురేంద్ర, పొలిటి బ్యూరో కన్వీనర్ వారణాసి లక్ష్మీనారాయణతో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ మరియు పొలిట్ బ్యూరో సభ్యులు పాల్గొన్నారు.







## హంగర్గ గ్రామం నుండి కొండగట్టుకు మహా పాదయాత్ర ఆంజనేయ స్వాములు

**నిజాంబాద్ పోతంగల్ మార్చ్ 28 (డిడి9 వార్త)**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం లోని హంగర్గా గ్రామం నుండి కొండగట్టుకు మహా పాదయాత్రగా వెళ్తున్న ఆంజనేయ స్వాములు గత కొన్ని సంవత్సరాల నుండి మహా పాదయాత్రగా కొండగట్టుకు వెళుతున్నామని ఆంజనేయ స్వాముల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హంగర్గా స్వాములు పాల్గొన్నారు.

## సారంగాపూర్‌లో పేకాట స్థావరంపై సీసీఎస్ మెరుపుదాడి

**నిజామాబాద్ జిల్లా 28 మార్చి (డీడీ9 వార్త) :** నిజామాబాద్ నగరంలోని సారంగాపూర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసులు మెరుపుదాడి నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ మస్తాన్ వలి ఆధ్వర్యంలో సీసీఎస్ సిబ్బంది ఈ దాడులు చేపట్టారు. నగరంలో పేకాట, జూద కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీస్ కమిషనర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో సీసీఎస్ బృందం అప్రమత్తంగా నిఘా నిర్వహిస్తోంది. ఈ క్రమంలో 6వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సారంగాపూర్ ప్రాంతంలో పేకాట జరుగుతోందని సమాచారం అందడంతో సీసీఎస్ సిబ్బంది అక్కడికి వెళ్లి ఆకస్మికంగా దాడి చేశారు. దాడి సందర్భంగా పేకాట ఆడుతున్న 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 7 సెల్ ఫోన్లు, రూ.5,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని తదుపరి విచారణ మరియు చట్టపరమైన చర్యల కోసం 6వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. నగరంలో ఎక్కడైనా పేకాట, జూదం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.



## కళాభవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

**నిజామాబాద్ జిల్లా 28 మార్చి (డీడీ9 వార్త) :** భీంగల్ మండలంలోని ప్రజా జానపద కళాకారుల కోసం కళాభవనం నిర్మించేందుకు తగిన స్థలం కేటాయించాలని కళాకారులు స్థానిక అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం భీంగల్ ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. మండలంలోని పలు గ్రామాల్లో భజన, సింధు, నాటక తదితర జానపద కళలకు చెందిన కళాకారులు పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళలు ఇప్పటికీ కొనసాగుతున్నప్పటికీ వాటిని అభ్యసించేందుకు, ప్రదర్శనలు నిర్వహించేందుకు సరైన వేదిక లేక కళాకారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం కళాకారులు తమ సాధన కోసం మరియు కార్యక్రమాల నిర్వహణ కోసం తగిన స్థలం లేక వివిధ ప్రదేశాల్లో ఇబ్బందులతో కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తోందన్నారు. జానపద కళలను సంరక్షించడానికి, యువతలో వాటిపై ఆసక్తి పెంచేందుకు మండల కేంద్రంలో ప్రత్యేకంగా కళాభవనం ఏర్పాటు చేయడం అవసరమని అభిప్రాయపడ్డారు. కాబట్టి భీంగల్ మండల కేంద్రంలో జానపద కళాకారుల సౌకర్యార్థం కళాభవనం నిర్మాణానికి తగిన స్థలం కేటాయించాలని ఎంపీడీవోను కోరారు. ప్రభుత్వం జానపద కళలను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**డిడి9 వార్త గుడిహత్నూర్:** మండలంలోని మేకలగండి వద్ద 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం, ఉట్నూర్ మండలం బిర్సాయిపేట్ గ్రామానికి చెందిన అప్సర్ ఖాన్ ఆయన భార్య రుమానా బేగం ద్విచక్ర వాహనంపై ఆదిలాబాద్ వైపు ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో మేకలగండి వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ వారి వాహనాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో దంపతులు ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే హైవే అంబులెన్స్ సిబ్బంది వారిని చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో డ్యూటీ వైద్యులు రుమానా బేగంను పరీక్షించగా, ఆమె అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**జుక్కల్, మర్చి 28(డిడి9 వార్త):** మద్నూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న విధానం, విద్యార్థుల హాజరు శాతం, కేంద్రంలో కల్పించిన సౌకర్యాలపై విద్యాశాఖ అధికారి రాజును అడిగి తెలుసుకున్నారు.పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్యం మరియు భద్రత దృష్ట్యా వైద్య సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యభిచార గృహాలపై సీసీఎస్ మెరుపుదాడి

**నిజామాబాద్ జిల్లా 28 మార్చి (డీడీ9 వార్త) :** నిజామాబాద్ నగరంలోని గాయత్రి నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న వ్యభిచార గృహాలపై సీసీఎస్ పోలీసులు మెరుపుదాడులు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ ఇన్‌చార్జి మస్తాన్ వాలి ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం ఈ దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా ఇద్దరు విటురాళ్లు, ఇద్దరు విటుడులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఐదు మొబైల్ ఫోన్లు, రూ.5,690 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని తదుపరి చర్యల కోసం నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.



## హనుమాన్ జయంతి సందర్భంగా నిషేధాజ్ఞలు

**నిజామాబాద్ జిల్లా 28 మార్చి (డీడీ9 వార్త) :** హనుమాన్ జయంతి పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు జారీ చేసినట్లు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. పరిస్థితులను సమీక్షించిన అనంతరం బీఎన్ఎస్ఎస్ సెక్షన్-163 కింద ఈ ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ ఆదేశాలు మార్చి 31 నుండి ఏప్రిల్ 4 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఎలాంటి సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించాలన్నా ముందుగా అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు నిషేధమన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం లేదా మత్తు పదార్థాల వినియోగం, టపాకాయలు కాల్చడం, డీజేలు వంటి అధిక శబ్ద పరికరాల వినియోగం, బైక్ ర్యాలీలు నిర్వహించడం నిషేధమని తెలిపారు. జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగాన్ని కూడా నిషేధించినట్లు పేర్కొన్నారు. విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, మిలిటరీ/పారా మిలిటరీ సిబ్బంది, హోం గార్డులకు ఈ ఆదేశాలు వర్తించవని తెలిపారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై బీఎన్ఎస్ సెక్షన్ 223 సహా ఇతర చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.



# బోథ్లో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు చేయాలి.. ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- ఆర్టీసీ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.



**బజార్హత్నూర్, (డిడి 9వార్త న్యూస్ ):-**

అసెంబ్లీ హాలులో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సమ స్యలపైశనివా రంనిర్వహించిన సమావేశానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ. బోథ్ మండల కేంద్రంలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని, అదే విధంగా బోథ్ నియోజక వర్గంలోని అన్ని గిరిజ నగ్రామా

లకు ఆర్టీసీ సేవలు కనెక్టివిటీ చేయాలని తెలిపారు.బోథ్ నుంచి మహా పోచమ్మ నుంచి నిర్మల్, ఇటు మహారాష్ట్ర లోని శివుని, చికిలి, భైంసా, కిన్వాట్, మాహుర్, నాందేడ్ తదితర అంతరరాష్ట్ర బస్సు సర్వీస్ లు నడపటంతో ఆర్టీసీ ఆదాయం పెరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అదే


విధంగా ఇచ్చోడ మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం సీసీ రోడ్లు, మరుగుదొడ్లు, రెస్ట్ రూంలు, త్రాగు మంచి నీటి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చా రు . అదే విధంగా జిల్లా కేంద్రానికి, హైదరాబాద్ రాజధాని కి నియోజకవర్గంలో ని ప్రతి గ్రామం వారికి బస్సు సర్వీస్ చేరువగా చేయాలని, మేజర్ రిమోట్, కనెక్టివిటీ గ్రామాల్లో బస్ షెల్టర్లు ఏర్పా టు చేయాలని కోరారు.

# రాజీమార్గమే రాజా మార్గం

**బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కుంభ సందీప్.**

**బోథ్,మార్చి28(డిడి 9వార్త ):**

బోథ్ సివిల్ కోర్టు లోశనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధి లోని సుమారు 1326 కేసులు పరిష్కారం చేసినట్లు,బ్యాంకు అదాలత్ ద్వారా 1468000 బ్యాంకు రికవరీ జరిగినట్లు, బోథ్ జడ్జి కుంభ సందీప్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమం వల్ల కక్షి దారులడబ్బు,సమయం,ఆదా అవుతుందన్నారు.కాన ప్రజలు లోక్ అదాలత్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.


Disposal Report
Telangana State Legal Services Authority - Hyderabad
District Name : ADILABAD | Location Name : BOATH

| S.NO | CATEGORY NAME | NO. OF IDENTIFIED CASES | NO. OF REFERRED CASES | NO. OF DISPOSED CASES | AMOUNT OF DISPOSED CASES |
|---|---|---|---|---|---|
| | REGULAR - CRIMINAL CASES | | | | |
| 1 | CALENDER CASES(EXCISE) | 160 | 160 | 88 | 0 |
| 2 | CALENDER CASES(IPC) | 370 | 370 | 51 | 0 |
| 3 | CRIMINAL ADMISSION CASES | 370 | 370 | 57 | 0 |
| 4 | DOMESTIC VIOLENCE CASES | 12 | 12 | 3 | 0 |
| 5 | STC NI ACT | 32 | 32 | 4 | 0 |
| 6 | SUMMARY TRIAL CASES | 1500 | 1500 | 1123 | 0 |
| | TOTAL | 2444 | 2444 | 1326 | 0 |
| | PLC - CIVIL CASES | | | | |
| 1 | BANK RECOVERY CASES | 10 | 10 | 8 | 14,68,000 |
| | TOTAL | 10 | 10 | 8 | 14,68,000 |
| | GRAND TOTAL | 2454 | 2454 | 1334 | 14,68,000 |

# ఆకపెల్లి లక్ష్మణ్కు కన్నీటి వీడ్కోలు



- అంతక్రియల్లో పడేమోసిన ఆడే గజేందర్
- లక్ష్మణ్ మృతి పార్టీకి తీరని లోటు

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (డిడి 9 వార్త న్యూస్)**

డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆకపెల్లి లక్ష్మణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో ఆయన అంతక్రియలు విషాద వాతావరణంలో నిర్వహించ బడ్డాయి. ఈ అంతక్రియల్లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు లక్ష్మ రెడ్డి పాల్గొని, పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నియోజకవర్గం ఇంచార్జ్ అడే గజేందర్ మాట్లాడుతూ, లక్ష్మణ్ వారి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై పనిచేసిన నాయకుడిగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, లక్ష్మణ్ కి చివరి వీడ్కోలు పలికారు

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఎన్నికైన పసుల చంటి గారికి ఆత్మీయ సన్మానము



**బోథ్,మార్చి28(డిడి 9వార్త ):**

ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఎన్నికైన పసుల చంటి గారికి వార్డు సభ్యులు షేక్ షాకీర్ గారి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.

ఆదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ .కాంగ్రెస్ పార్టీ జెండాని మోసి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకి జిల్లా కార్యవర్గంలో చోటు ఇచ్చి కార్యకర్తల కష్టానికి తగిన గౌరవం ఇచ్చారని. ఇందుకు బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ గారు, మాజీ ఎంపీ సోయం బాపురావు గారు సహకరించారని తెలుపుతూ,,పార్టీని నమ్ముకుని పార్టీ సిద్ధాంతాలతో ముందుకు నడిచే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ గుర్తించి తగిన పదవులతో చోటు కల్పిస్తుందని తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ రజియా బేగం, వార్డు సభ్యులు తిరుపతి, సంతోష్ గిరిజ బాయ్, కాంగ్రెస్ నాయకులు కౌసర్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ అంటే అంత వివక్ష నా

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి 9 వార్త న్యూస్ )**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నేలా లక్ష్మణ్ ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వానికి అదిలాబాద్ ఎయిర్పోర్ట్ మంజూరు గురించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేయలేదని ఆ శాఖ మంత్రి పార్లమెంట్లోని చెప్పడం విడ్డూరంగాను విస్మయం కలిగించిందని ఆదిలాబాద్ అంటే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి ఇంత వివక్షన అని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నేల లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారమైన ఇచ్చోడలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు కనీసం రైలు సౌకర్యం లేదని విమానం వస్తుందని జిల్లా ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం ఎన్నో ఏళ్లుగా చెబుతున్న అవి వట్టి మాటలుగా రుజువయ్యాయని అన్నారు. గత బి ఆర్ ఎస్ నేటి బీజేపీ కాంగ్రెస్ సీఎంలు మంత్రులుఎంపీలు వాళ్ల వాళ్ల జిల్లాలను మాత్రమే అభివృద్ధి చేయించుకున్నారు తప్ప విద్యా వైద్యం ఉపాధి రంగాలలో పూర్తిగా వెనుకబడిన అదిలాబాదును మాత్రం పట్టించుకోలేదని వాపోయారు. తక్షణమే రాష్ట్ర



ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం స్పందించి సంయుక్తంగా ఆదిలాబాద్ ఆర్మూర్ రైల్వే లైన్ ఎయిర్పోర్టు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ భూమి ఏర్పోర్ట్ కోసం అట్లాగే రైల్వేకు అన్ని సౌకర్యాలు సర్వేలు పూర్తయిన కూడా ఏండ్లు గడిచిన అధికారంలో జిల్లా ఎంపీలు ఎమ్మెల్యేలు గట్టిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. దళిత గిరిజనులు వెనుకబడ్డ పేద బీసీలు ఉన్న ఆదిలాబాద్ జిల్లా దేశంలోని అత్యంత వెనుకబడిందని దీనికి కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలేనని విమర్శించారు. ఇకనైనా జిల్లాను ఆధునికంగా అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

# పిప్పిరిలో ఏప్రిల్ 6న ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ

**ఆదిలాబాద్, మార్చి : 28 (డిడి9వార్త ప్రతినిధి ):-**

పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తి, 99 రోజుల ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహణ ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర ఉన్నత అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఇచ్చిన హామీల అమలు చేసే పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశ, నిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్న 99 రోజుల 'ప్రజాపాలన' ఉత్సవాలలో భాగంగా మరియు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బలమైన పునాది వేసిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని పిప్పిరి గ్రామంలో ఏప్రిల్ 6న

నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు అధికారులు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. శనివారం అసెంబ్లీ కమిటీ హాల్లో రాష్ట్ర ఉన్నత అధికారులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లతో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించి, అధికారులకు దిశ, నిర్దేశం చేశారు.

"ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. మూడేళ్ల క్రితం తాను చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర పిప్పిరి గ్రామం నుంచే ప్రారంభమైందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాట ఇస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. అందుకే ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా, పాదయాత్ర సమయంలో కొన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పత్రాలను అందజేస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 6న ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి బాసరకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం అక్కడ జరిగే కార్యక్రమంలో పాల్గొని, మధ్యాహ్నం 2 గంటలకు పిప్పిరి గ్రామానికి చేరుకుని బహిరంగ సభలో ప్రసంగిస్తారని ఆయన వివరించారు. " రాష్ట్రంలో '99 రోజుల ప్రజాపాలన ఉత్సవాలు' ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే గ్రామసభల నిర్వహణతో పాటు, ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను పిప్పిరిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. "అని తెలిపారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 'ధరణి' పోర్టల్ ద్వారా ప్రొహిబిషన్ (నిషేధిత) జాబితాలో చేర్చిందని, దీనివల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర సందర్భంగా తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన గుర్తుచేశారు. ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాటి సీఎల్పీ నేతగా తాను కలిసి.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులను వేధిస్తున్న ధరణిని రద్దు చేసి, పారదర్శకమైన వ్యవస్థను తెస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆ మాట ప్రకారమే అధికారంలోకి రాగానే 'భూభారతి' చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం అసైన్డ్ భూములను 'పార్ట్-బి'లో పెట్టి రైతులకు హక్కులు లేకుండా చేసిందని, కానీ తమ ప్రభుత్వం చట్టబద్ధంగా వారి హక్కులను కాపాడుతుందని స్పష్టం చేస్తూ, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు సూచించారు.

2004లో జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా ఆడ వద్ద కొమరం భీమ్ ప్రాజెక్టు పనులు ప్రారంభమైనప్పటికీ, గత పది ఏళ్లుగా కాలువల నిర్మాణం పూర్తికాకపోవడంతో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, కుడి మరియు ఎడమ కాలువలను వెంటనే పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే చికుమాను, పులిమడుగు, కుప్టీ త్రివేణి సంగమం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రస్తుత స్థితిగతులపై వివరాలు ఆరా తీశారు.

గిరిజనుల అభ్యున్నతి కోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకం ద్వారా సాగును ప్రోత్సహించాలని సూచించారు. గిరిజన మహిళలు స్వయం ఉపాధిలో రాణించేలా వారికి వడ్డీ లేని రుణాలు అందిస్తూ తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

గతంలో పాదయాత్ర సందర్భంగా కేస్లాపూర్ లోని నాగోబా దేవాలయాన్ని సందర్శించినప్పుడు, మెస్రం వంశీయులు తమ సమస్యలను వివరించి ఆలయ అభివృద్ధిని కోరిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆలయ అభివృద్ధి కోసం నిధులు కేటాయించామని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని స్పష్టం చేశారు. అదే విధంగా, ఈ ఏడాది జూన్ 2 నుండి ప్రారంభించబోయే నూతన పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు.

ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అయితే పాదయాత్రలో చాలామంది పేదలు ఇళ్ల కోసం విన్నవించుకున్నారని గుర్తు చేశారు. ఏజెన్సీ మరియు గిరిజన ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇళ్ల సంఖ్య కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చినా వాటిని స్వీకరించాలని, అర్హులందరికీ ఇళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారులు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు, శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజా పాలన 99 రోజుల ఉత్సవాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆనాటి సీఎల్పీ నేత ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిప్పిరి గ్రామం నుంచి చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 6న నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి హాజరవుతున్న బహిరంగ సభకు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చట్టబద్ధంగా ఉన్న వాటిని పరిష్కరించాలని, సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా వారికి మంజూరు పత్రాలను అందించే విధంగా చూడాలన్నారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, వెడమ బొజ్జు, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉప్పల్, ఎడ్యుకేషన్ సెక్రెటరీ యోగితారాణా, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా కలెక్టర్ హరిత, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు ఉన్నవారికి శుభవార్త

**బజార్హత్నూర్, మార్చి 28(డిడి 9వార్త న్యూస్ ):**

రేషన్ కార్డు లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఏప్రిల్ నెలలోనే ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది.

ప్రస్తుతం భారత ఆహార సంస్థ (FCI) గోదాముల్లో బియ్యం నిల్వలు భారీగా పేరుకుపోవడంతో, రాబోయే కొత్త ధాన్యానికి చోటు కల్పించేందుకు ప్రభుత్వం ఈ కీలక అడుగు వేసింది.

ప్రస్తుతం నెలకు ఒక్కో వ్యక్తికి 6 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నారు. మూడు నెలల కోటా కలిపి ఏప్రిల్లో ఒక్కో వ్యక్తికి 18 కిలోల బియ్యం అందుతాయి. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులుంటే 72 కిలోలు, ఐదుగురు సభ్యులుంటే ఏకంగా 90 కిలోల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తారు. గత సీజన్లకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (CMR) భారీగా చేరడం, త్వరలో యాసంగి ధాన్య సేకరణ ప్రారంభం కానుండటంతో గోదాములను ఖాళీ చేయడం అత్యవసరంగా మారింది. మూడు నెలల కోటాను ఒకేసారి అందించేందుకు వీలుగా పౌరసరఫరాల శాఖ సాఫ్ట్వేర్లో మార్పులు చేస్తోంది. లబ్ధిదారులు ఒకేసారి వేలిముద్ర వేయాలా లేక మూడుసార్లు వేయాలా అనే సాంకేతిక అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.05 కోట్ల రేషన్ కార్డుల పరిధిలోని 3.40 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. ఇందుకోసం సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సిద్ధం చేస్తున్నారు. ఏప్రిల్ 1 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పంపిణీ ప్రారంభించాలని యోచిస్తున్నారు.



# బీర్కూర్ మండలంలో హనుమాన్ స్వాములకు భిక్ష కార్యక్రమం

- యువ నాయకుడు మియాపూర్ శశికాంత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహణ

**బీర్కూర్, మర్చి 28(డిడి9 వార్త):**

బీర్కూర్ మండల కేంద్రంలో హనుమాన్ స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని బీర్కూర్కు చెందిన యువ నాయకుడు మియాపూర్ శశికాంత్ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తి భావంతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన హనుమాన్ స్వాములకు ప్రత్యేకంగా భిక్షను సమర్పించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. భక్తులు స్వాములకు భిక్షగా అన్నపానాలు, పండ్లు, ప్రసాదాలను అందించి తమ భక్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో



పాల్గొన్న స్వాములు భజనలు చేస్తూ భక్తి గీతాలతో ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాములకు భిక్ష సమర్పించి సేవచేశారు. భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కార్యక్రమాన్ని నిర్వహించిన యువ నాయకుడు మియాపూర్ శశికాంత్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం భక్తి భావంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. హనుమాన్ స్వాముల ఆశీర్వాదాలతో గ్రామం అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల హనుమాన్ స్వాములు, భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం భక్తి భావంతో, క్రమశిక్షణతో కొనసాగింది.

# ఏప్రిల్ 6 వ తేదీ లోపు జర్నలి

## స్టుల అక్రెడిటేషన్కు దరఖాస్తు గడువు.

**ఆదిలాబాద్ ,(డిడి 9వార్త ప్రతినిధి ):-**



తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డుల కోసం ఏప్రిల్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక సూచించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె పలు వివరాలు వెల్లడించారు.జర్నలిస్టులు తమ యాజమాన్యాల నుంచి పొందిన సిఫార్సు లేఖతో పాటు అవసరమైన పేపర్ కటింగులు విద్యార్హతల సర్టిఫికెట్లు ఇండిపెండెంట్ జర్నలిస్టులు కటింగ్లతో పాటు సంబంధిత ఎడిటర్ పత్రికకు వార్తలు రాసినట్లు ధ్రువీకరించే లేఖ సంబంధిత అర్హత పత్రాలను జత చేయడంతో పాటు తాము వేరే ఇతర వృత్తులలో అనగా సొసైటీ చైర్మన్, డైరెక్టర్ ప్రభుత్వ ఉద్యోగం, న్యాయవాద వృత్తి, సర్పంచ్ తదితర ఇతరత్రా ఏ పదపదవుల్లో కొనసాగడం లేదని సెల్ఫ్ డిక్లరేషన్ జతచేసి హార్డ్ కాపీని సంబంధిత డిపిఆర్ఓకార్యాలయాలలో అంద జేయాలని, అప్లికేషన్ను పూర్తి చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని తెలి

పారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు. తప్పుడు

సమాచారం ఇచ్చిన వారిపై సంబంధిత అధికారులకు కఠిన చర్యలకై ఆదేశాలు ఇవ్వనున్నట్లు స్పెషల్ కమిషనర్ వెల్లడించారు.ఇప్పటికే రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ రెండుసార్లు సమావేశమై జీఓ అమలు, విధి విధానాలపైచర్చించిందని, అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను సమీక్షిస్తూ, అర్హత ప్రమాణాలు పూర్తి చేసిన జర్నలిస్టులకు కార్డులు జారీచేసేచర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## రాజీ మార్గమే రాజా మార్గం

## జాతీయ లోక్ అదాలత్లో 50కి పైగా కేసుల పరిష్కారం




స్పెషల్ మొబైల్ జడ్జి బి. దీక్ష

కామారెడ్డి, మర్చి 28(డిడి9 వార్త):కామారెడ్డి జిల్లా ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం కామారెడ్డిలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా స్పెషల్ మొబైల్ కోర్టు అడిషనల్ జెసీజే/స్పెషల్ మొబైల్ జడ్జి బి. దీక్ష మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీపడదగ్గ సివిల్, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్, మోటార్ వాహన ప్రమాద బీమా వంటి కేసులను ఇరువర్గాల అంగీకారంతో పరిష్కరించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ మొబైల్ కోర్టు ద్వారా సుమారు 50కి పైగా కేసులు పరిష్కరించబడినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మొబైల్ కోర్టు లోక్ అదాలత్ బెంచ్ సభ్యులు న్యాయవాది ఎం.ఏ. సలీం మాట్లాడుతూ, కోర్టు పరిధిలో ఉన్న రాజీపడగల సివిల్ కేసులు, కాంపౌండింగ్ క్రిమినల్ కేసులు వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా సులభంగా, ఎటువంటి కోర్టు ఖర్చులు లేకుండా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కాబట్టి కక్షిదారులు, దరఖాస్తుదారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు న్యాయవాదులు ఎం.ఏ. సలీం, సి.హెచ్. మురళి, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కక్షిదారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడా స్పోర్ట్స్ స్కూల్స్లో 4వ తరగతి ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహణ

**కామారెడ్డి, మర్చి 28(డిడి9 వార్త):**

వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (ఎస్ఏటిజి), హైదరాబాద్, తెలంగాణ క్రీడా స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో శనివారం (28-03-2026) కామారెడ్డి జిల్లాలోని ఇందిరా గాంధీ స్టేడియంలో తెలంగాణ క్రీడా స్పోర్ట్స్ స్కూల్స్లో నాల్గవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి సెలెక్షన్స్ నిర్వహించారు.జిల్లా యువజన, క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికల ప్రక్రియలో విద్యార్థులకు 9 విభాగాల్లో శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలోని 25 మండలాల నుంచి సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ ఎంపికల్లో రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం 10 మంది విద్యార్థులు, 10 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు.

ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ సెక్రటరీ హీరాలాల్, కామారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మాజీ ఎస్జీఎఫ్ సెక్రటరీ పి. వెంకట్, నాయబ్ రసూల్, క్రీడా స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కార్యక్రమ నిర్వహణలో సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులు సాయి మౌర్య,వై. నర్సింహారెడ్డి,నరేష్ రెడ్డి,అనిల్ కుమార్, లక్ష్మన్ రాథోడ్,పి. అశోక్,కేసురేష్,జె. మోహన్ రెడ్డి, బాణాల భాస్కర్ రెడ్డి,బి. అరుణ,కే. స్వప్న,ఎం. విజయలక్ష్మి ,బి. రేణుక,పి. సంజీవులు మరియు జిల్లా యువజన, క్రీడల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్టీసీ సమస్యల పై ఆదిలా

- **బాద్,నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ప్రజా ప్రతినిధుల ముఖాముఖి సమావేశం..**
- **అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**
  **- మంత్రి పొన్నం ప్రభాకర్**

**ఆదిలాబాద్, ( డిడి 9వార్త ప్రతినిధి )**

మహా లక్ష్మీ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండడంతో నియోజ కవర్గాల వారిగా కావాల్సిన మౌలిక సదుపాయాలు, కొత్త బస్సులు, బస్ స్టేషన్ ల అభివృద్ధి , కొత్త రూట్లు,బస్ డిపో ల అవసరాల పై మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల ప్రజా ప్రతినిధులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో కలిసి ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నారు. మూడవ రోజు అదిలాబాద్ ,కరీంనగర్ , ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులతో అసెంబ్లీ కమిటీ హాల్ -1 లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు..చెన్నూరు నియోజకవర్గంలో బస్ స్టేషన్ అభివృద్ధి తో పాటు కొత్త రూట్ లలో బస్సులు నడిపించాలని మంత్రి వివేక్ వెంకట్ స్వామి సూచించారు. సింగరేణి ఏరియా లో కార్మికులకు ఇబ్బందులు లేకుండా గతంలో నడిచిన రూట్లతో పాటు అదనపు రూట్ లలో నడిపించాలని కోరారు.

ఖానాపూర్ నియోజకవర్గంలో జగిత్యాల నుండి కడెం బస్సులు నడిపించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సూచించారు. ఆదిలాబాద్ , కరీంనగర్ , హైదరాబాద్ కి బస్సులు పెంచాలన్నారు. ఉట్నూరు ఆదిలాబాద్ మధ్య బస్సులు నడిపించాలని ఉట్నూరు ఆర్టీసీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. నిజాం కాలంలో నిర్మించిన ఆసిఫాబాద్ పురాతన బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. బస్ స్టేషన్ లో ఫ్లాట్ ఫాం సంఖ్య పెంచాలని కోరారు.

5 పల్లె వెలుగు బస్సులు గ్రామాలకు నడపాలని కోరారు. నియోజకవర్గం నుండివే ములవాడ ,కొండగట్టు కి ప్రత్యేక బస్సులు నడ

పాలని కోరారు. ఆర్టీసీ పెట్రోల్ బంకు ప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. బోథ్ ప్రాంతంలో ఇచ్చోడ నుంచి సొనాల మీదుగా బోథ్ వరకు చాలా రూట్ లలో బస్సులు బంద్ అయ్యాయని, కొత్త రూట్ లలో బస్సులు నడిపించాలని కోరారు.నిర్మల్ నుంచి ఇచ్చోడ, బజార్ హత్నూర్ వరకు డే &నైట్ బస్సులు వేయాలని, ఇచ్చోడ బస్ స్టేషన్ 18 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉందని దానిని అభివృద్ధి చేయాలని కోరారు.ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ, ఇచ్చోడ, మీదుగా బజార్ హత్నూర్ వరకు ఉట్నూర్ డిపో బసు, సిరికొండ ,తలైగూడ , కరంజీ , నిగ్నె , వధురు , కుంతల మీదుగా బస్సులు నడపాలని సూచించారు.ఆదిలాబాద్ నుంచి గుడి హత్నూర్, ఇచ్చోడ, దేగాం, జాతర్ల, బజార్ హత్నూర్, సొనాల, బోథ్ మీదుగా కొత్త హైదరాబాద్ బస్ ప్రవేశ పెట్టాలనిసూచించారు.సొనాలలో కొత్త బస్సు స్టేషన్ మంజూరు చేయాలని తెలిపారు.

2027 జూన్ లో పుష్కరాలు

సమీపిస్తుండటంతో బాసర లో బస్ స్టేషన్

ఆధునీకరించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ విజ్ఞప్తి చేశారు.ఫ్లాట్ ఫామ్ పెంచాలని ,టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. ఉబెర్ బస్ స్టేషన్ లో సీసీ వేయాలని కోరారు. భైంసా నుండి పోహ్రాద్ బస్సులు నడపాలన్నారు. సిర్పూర్ కాగజ్ నగర్ లో బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని రోడ్లతో సంబంధం లేకుండా మారుమూల ప్రాంతాల్లో బస్సులు నడపాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ విజ్ఞప్తి చేశారు.


మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల వారిగా మంత్రులు ,ఎమ్మెల్యేలు ఇచ్చిన వినతులు స్వీకరించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అన్ని జిల్లాలో నియోజకవర్గాల వారిగా ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని బస్ స్టేషన్లలో టాయిలెట్స్ , మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. బస్ స్టేషన్ అభివృద్ధిలో ఆర్టీసీ తో ఎమ్మెల్యేలు తమ ఫండ్స్ ద్వారా సహకరించాలని కోరారు. కొత్త వస్తున్న బస్సులు ఎక్కడెక్కడ అవసరాలు ఉన్నాయి అక్కడకి పంపిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కొత్త రూటులో బస్సులు పంపించడానికి యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులతో లు ఆర్టీసీ అధికారులు ప్రజాసంబంధాలు కలిగి ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వహిస్తే ఆ చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమీక్షా సమావేశంలో కరీంనగర్ ఆదిలాబాద్ , ఖమ్మం ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, డా,, సంజయ్ కుమార్,కౌశిక్ రెడ్డి ,మేడిపల్లి సత్యం, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, విజయ రమణ రావు , వెడ్మా బొజ్జు,కోవా లక్ష్మీ ,అనిల్ జాదవ్ , రామారావు పటేల్ ,పాల్వాయి హరీష్ బాబు ,పాయం వెంకటేశ్వర్లు ,రాందాస్ నాయక్ , జారే ఆది నారాయణ, కోరం కనకయ్య ,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడి లు , ఆర్ఎం లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బజార్హత్నూర్ మండల కేంద్రంలో సహకార బ్యాంకు ఏర్పాటు చేయాలని అఖిలపక్ష రైతుల వినతి

**బజార్హత్నూర్, (డిడి 9వార్తన్యూస్ ):-**

ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ ప్రాథమిక సహకార సంఘం (పిఎసిఎస్)లో శనివారం రోజు పర్సన్ ఇంచార్జి సంతోష్ అధ్వర్యంలో ప్రాథమిక సహకార సంఘం సాధారణ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పిఏసిఎస్ పూర్వ సభ్యులు,బజార్హత్నూర్ మండల రైతులు పలు విషయాలు చర్చిస్తూ పర్సన్ ఇంచార్జి ముందు ఉంచారు. ప్రదానంగా రైతులకు ఇబ్బందులని దృష్టిలో ఉంచుకొని బజార్హత్నూర్ మండల కేంద్రంలో ఒక సహకార బ్యాంక్ ఏర్పాటు చేయాలని అఖిలపక్ష రైతులు కోరారు. అదే విదంగా మొక్క జొన్న, జొన్న, శనగ, తదితర రబీ పంటలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.గతంలోని యాసంగి పంటలు జొన్న, మొక్క జొన్న, శనగ, ధనియాలు తదితరా లని రైతులు ఇక్కడే అమ్ము కొనునట్లు మార్కుఫెడ్ ద్వారా అవకాశం ఉండేది. ప్రస్తుతం అలాగే అవకాశం కల్పించాలని కోరారు. మినీ మార్కెట్ కేంద్రం అవసరం అని తెలిపారు.ఈ



సమావేశంలోపర్సన్ ఇంచార్జి ఇంచార్జి సంతోష్, మాజీ జడ్పీటీసీ కొత్త శంకర్, లక్కం శంకర్, చట్లవినీల్ కుమార్,సూది నంది న ర్సయ్య, బాల గోవింద్, దుబ్బుల చంద్ర శేకర్,గాండ్ల రాజు, చట్లసుభాష్,మహేందర్,చట్ల రాము వివిధ గ్రామాల నుంచి వచ్చినపలు వురురైతులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూర్ లో అంగరంగ వైభవంగా మూడవరోజు హరినామ సప్తహ



**నిజామాబాద్ పోతంగల్ మార్చ్ 28 (డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కల్లూర్ గ్రామంలో అఖండ హరినామ సప్తహ మహోత్సవాలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ప్రవచనంలో హ.భా.పా. శ్రీమతి అనసూయ రెడ్డి బాల్కికర్ భక్తులను మంత్రముగ్ధులను చేశారు. నేటి యువత సనాతన ధర్మం చూపిన బాటలో నడవాలని, చిన్నతనం నుంచే పిల్లలకు ధర్మం, క్రమశిక్షణ పట్ల అవగాహన కల్పించాలని ఆమె పిలుపునిచ్చారు.సామూహిక భజనలు, నామ సంకీర్తనల ద్వారా గ్రామంలో సాత్విక శక్తి పెరుగుతుందని, మనస్సు నిర్మలమవుతుందని వివరించారు. మాలధారణ అనేది కేవలం బాహ్య రూపం కాదని, అది ఒక నియమబద్ధమైన జీవన శైలికి నిదర్శనమని గుర్తు చేశారు. భారతీయ సంస్కృతి రక్షణలో ఛత్రపతి శివాజీ మహారాజ్ పోషించిన పాత్రను, శ్రీరామ చంద్రుని ధర్మనిరతిని ఉదాహరణలుగా చెబుతూ భక్తులలో ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపారు. కల్లూర్ గ్రామమంతా హరినామ స్మరణతో భక్తి పారవశ్యంలో మునిగి తేలింది.

# చేతనానగర్ గ్రామంలో కొత్త గ్రామపంచాయతీ పనులు ప్రారంభం

- **గ్రామ సర్పంచ్ కుర్వాడే కాంత సునీల్ ఆధ్వర్యంలో బోర్ ఏర్పాటు – నీటి సమస్యకు పరిష్కారం**

**నిజామాబాద్ జిల్లా, పోతంగల్ 28(డిడి9 వార్త):**

మండలంలోని చేతనానగర్ గ్రామంలో కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

ఎండాకాలంలో గ్రామానికి నీటి కొరత రాకుండా ముందస్తు చర్యగా కొత్త బోర్ వేయించి గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీకి సంబంధించిన కొత్త పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుర్వాడే కాంత సునీల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదవ్ రావు,



వార్డు సభ్యులు సావిత్రి, నరసింహులు, లక్ష్మణ్, పులి జ్యోతి, సాయిలు, నక్కేవర్ రాజాబాయి, నెమలి హనుమంతు పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు దేవునాలే గంగుబాయి, మక్కయ్య, సంజు, గోదావరి, జనబాయి తదితరులు హాజరయ్యారు.

## కోటగిరీలో కుస్తీ పోటీలు లాస్ట్ ఫైనల్ కుస్తీ 2000

**నిజామాబాద్ కోటగిరి/(డిడి9 వార్త):**


నిజామబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని వినయ్ నగర్ కాలనీలో, శ్రీరామనవమి, సందర్భంగా, ప్రతి సంవత్సరం లాగే గ్రామస్తులంతా కలిసి, కుస్తీ పోటీలు, నిర్మి హించడం జరిగింది వివిధ పట్టణాలు, వివిధ రాష్ట్రాలు వివిధ మండలాల నుంచి వచ్చిన కుస్తీ వీరులు కుస్తీలో తలపడ్డారు. గెలిచిన కుస్తీ వీరులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇలాంటి, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రత ప్రవేశ భాగంగా కోటగిరీ ఎస్సై సునీల్ పోలీసులు కట్టదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగింది ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కుస్తీ పోటీలను. తిలికించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు. అదేవిధంగా



ప్రముఖులు తెల్ల రవి యువసేన, విలేకరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## కారెగాంలో పశువులకు ఉచిత టీకాలు పంపిణీ

**నిజామాబాద్ పోతంగల్ మార్చ్ 28:(డిడి9 వార్త):**



నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కారేగాం గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశు వైద్య పశు సంవర్ధక కోటగిరి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ సునీల్ అధ్యక్షతన గ్రామంలో పశువులకు గాలి కుంట వ్యాధి నిరోధక ఉచిత టీకాలను పంపిణీ చేశారు.ఆవు,గేదె జాతి 3 నెలల పై బడిన పశువులకు 102 అవు గేదెలను ఉచిత టీకాలు వేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీల్,ఉప సర్పంచ్ సతీశ్,సిబ్బంది సుధీర్ గౌడ్,అటెండర్లు లక్ష్మీ,భూమేష్,భాస్కర్,సతీశ్,గోపాల మిత్ర రియాజ్,పశుమిత్ర రాజేశ్,పశు పెంపకందార్లు పాల్గొన్నారు.

# ఒక సీసీటీవీ కెమెరా 100 మందితో సమానం

- నిర్విరామంగా విధులు నిర్వహించేది సీసీటీవీ కెమెరా
- ఇచ్చోడ మండలం బోరిగం గ్రామం నందు ఐదు కెమెరాల ప్రారంభం.
- తమ గ్రామ భద్రతలో భాగస్వామ్యులైన గ్రామ పెద్దలు.
- ఇచ్చోడ ఎస్హెచ్ఓ బండారి రాజు

**ఇచ్చోడ, మర్చి 28(డిడి9 వార్త):**

ప్రజల భద్రతలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తున్న ఈ కాలంలో, సీసీటీవీ కెమెరాలు నేర నియంత్రణలో సమర్థవంతమైన సాధనంగా నిలుస్తున్నాయని ఇచ్చోడ ఎస్హెచ్ఓ బండారి రాజు తెలిపారు. "ఒక సీసీటీవీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం" అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇచ్చోడ మండలం బోరిగం గ్రామంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజల సహకారంతో ఐదు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కెమెరాలు గ్రామంలోని ముఖ్య ప్రదేశాల్లో ఏర్పాటు చేయబడగా, ఇవి 24 గంటలపాటు నిర్విరామంగా పర్యవేక్షణ చేస్తూ గ్రామంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంలో కీలకంగా ఉపయోగపడతాయి. ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ బండారి రాజు మాట్లాడుతూ, సీసీటీవీ కెమెరాలు కేవలం నేరాలను గుర్తించడమే కాకుండా, నేరాలను ముందుగానే నివారించడంలో కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. గ్రామంలో కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు, ఇతర నేరాలు తగ్గుముఖం పడతాయని, ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుందని అన్నారు. గ్రామ భద్రత కోసం ముందుకు వచ్చి సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ పెద్దలు, యువతను ఆయన అభినందించారు. ఇతర గ్రామాలు కూడా ఇదే విధంగా ముందుకు వచ్చి తమ గ్రామాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీసు శాఖతో ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే నేరాలను పూర్తిగా నియంత్రించవచ్చని, భద్రమైన సమాజ నిర్మాణానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**జుక్కల్, మర్చి 28(డిడి9 వార్త)**

జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండలం పరిధిలోని శివారులో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి, భవన నిర్మాణం, గ్రౌండింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, వేగవంతంగా కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన ఉత్తమ విద్యా వాతావరణం కల్పించే విధంగా స్కూల్ నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ అధికారి అశోక్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రాజు, ఎంఆర్ఓ, ఎంపీడీఓ, సంబంధిత శాఖల అధికారులు మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.





# తక్కువ బరువుతో గుడ్లు సరఫరా అయితే కఠిన చర్యలు






- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**జుక్కల్, మర్చి 28(డిడి9 వార్త):**

మద్నూర్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్కూల్‌లోని స్టోర్ రూమ్‌ను పరిశీలించిన ఆయన, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ముఖ్యంగా గుడ్ల పరిమాణం, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్వయంగా గుడ్లను తూకం వేసి వాటి బరువును పరిశీలించారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా గుడ్ల బరువు ఉందో లేదో తనిఖీ చేస్తూ, తక్కువ బరువుతో సరఫరా అవుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా తక్కువ బరువుతో గుడ్లు సరఫరా అయితే సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సరఫరాలో నాణ్యత లోపాలు ఉంటే గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం మరియు వసతులపై ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. స్కూల్‌లో శుభ్రత, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రాజు, డీసీఓ రామ్మోహన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.










## గృహ జాబితా, గృహ గణనకు అధికారులకు ప్రత్యేక శిక్షణ

**కామారెడ్డి, మర్చి 28(డిడి9 వార్త):**

జిల్లాలో సెన్సస్-2027కు సంబంధించిన పనుల నిర్వహణలో భాగంగా అదనపు కలెక్టర్ విక్టర్ (రెవెన్యూ) ఆధ్వర్యంలో ఫీల్డ్ ట్రైనర్స్‌కు లెవల్-1 శిక్షణా కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం మార్చి 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు నిర్వహించబడుతుంది. ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ ఆదేశాల మేరకు సెన్సస్-2027లో భాగమైన దశ-1 గృహ జాబితా మరియు గృహ గణన (హెచ్.ఎల్.వో) కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లాలోని ఫీల్డ్ ట్రైనర్స్‌కు శిక్షణ ఇవ్వబడుతోంది. ఈ కార్యక్రమం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించబడింది.హైదరాబాద్‌లోని తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టరేట్ డైరెక్టర్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గృహ జాబితా మరియు గృహ గణన కార్యక్రమం 2026 మే 11 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో, జనాభా గణన 2027 పనులకు కేటాయించిన అధికారులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వబడుతున్నదని అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఫీల్డ్ ట్రైనర్స్‌కు లెవల్-1 శిక్షణా కార్యక్రమం మార్చి 28 నుంచి 30 వరకు ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు ఈ శిక్షణ కొనసాగుతుందని వెల్లడించారు.





## బజార్ హత్నూర్ పశువైద్యశాలలో పశువులకు ఉచిత గాలికుంటూ టీకాలు.

**బజార్హత్నూర్, మార్చి 28(డిడి 9వార్త):-**


ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని పశు వైద్య శాలలో శనివారం రోజు పశువైద్యశాఖ అధికారులు పశువులకు ఉచిత గాలి కుంటు( FMD )నివారణటీకాల వేశారు ఈ పశువైద్య శిబిరములో గ్రామ సర్పంచ్ పరచ సాయన్న,మండల పశువైద్యులు డాక్టర్ పర్వేజ్అహ్మద్,పశు వైద్య సిబ్బంది జాడే మారుతి, దుర్గాజీ, సుధాకర్,జగన్నాథ్, పలువురు రైతులు పాల్గొన్నారు.



## పోతంగల్ నుండి కొండగట్టుకు మహాపాదయాత్ర

**నిజామాబాద్ పోతాంగల్ మార్చ్ 28(డిడి9 వార్త):**

నిజాంబాద్ జిల్లా, పోతంగల్ మండల కేంద్రంలోని, పోతంగల్ గ్రామం నుండి కొండగట్టుకు మహా పాదయాత్రగా వెళ్తున్న స్వాములు, గత 15 సంవత్సరాల నుండి వెళ్తున్నాము అని తెలిపారు పాదయాత్ర వెళుతున్న స్వాములు, భూమయ్య గురుస్వామి, దత్త , సాయిరాం, రామ్, లాలు, శంకర్, లవన్, శశాంక్, నితిన్, సాయి , సాయిరాం, రాములు, సంజు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. కొండగట్టు వెళ్తున్న స్వాములకు ఆర్థిక సాయం అందజేసిన కోనేరు శశాంక్ 10000 అందజేశారు . ఈ కార్యక్రమంలో పబ్బ శేఖర్, టీవీ లక్ష్మణ్ పటేల్, గురుస్వామి గంటల రవి, గురు స్వామి భూమయ్య, అనిల్, లక్ష్మణ్, దత్తు, సాయిబాబా, తబలా, సాయిరాం, హనుమాన్ స్వాములు సివిల్, స్వాములు తదితరులు పాల్గొన్నారు



# అక్కడ సినిమా తీస్తుంది అనిల్.. ఆ ఇద్దరు ఫ్లాప్ భామలు సక్సెస్ కొట్టినట్టేనా?

డైరెక్టర్ అనిల్ రావిపూడి ఈ సంక్రాంతికి 'మన శంకర్ వరప్రసాద్ గారు'తో బ్లాక్ బస్టర్ కొట్టారు. నెక్స్ట్ సినిమా విషయంలో అనిల్ ఇచ్చే అప్డేట్స్ కంటే.. సోషల్ మీడియాలో దొరికే అప్డేట్సే ఎక్కువగా ఉన్నాయి. నెక్స్ట్ సంక్రాంతికి వస్తానని ఆయన జస్ట్ హింట్ ఇచ్చాడంతే. ఇంకేముంది నెట్టింట కథలు కథలుగా కథనాలు పుట్టించేశారు. దీంతో స్వయంగా అనిలే అప్డేట్ ఇవ్వాల్సి వచ్చింది. తనకు దర్శకుడిగా తొలి అవకాశమిచ్చిన కళ్యాణ్ రామ్, ఫస్ట్ హండ్రెడ్ కోర్ అందించిన వెంకటేష్‌తో కొలాబరేట్ అవుతున్నానని ఎనౌన్స్ చేశారు.

అనిల్ రావిపూడి కొత్త సినిమాలో హీరోలు ఎవరో తేలిపోయారు. ఇక వీరికి హీరోయిన్స్ చాయిస్ చెప్పాలిగా. ఈ ఛాన్స్ కూడా అనిల్‌కు ఇవ్వకుండానే సోషల్ మీడియాలో ఈ భామలు ఫిక్స్ అయ్యారంటూ వార్తలొచ్చేస్తున్నాయి. వెంకటేష్‌కు జోడీగా మహానటి కీర్తి సురేష్, కళ్యాణ్ రామ్‌కు పెయిర్‌గా బేబమ్మ కృతి శెట్టిని ఫిక్స్ చేశారు నెటిజెన్స్. ఏప్రిల్ నుంచే షూట్ మొదలు కావాల్సి ఉన్నా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్న నేపథ్యంలో జూన్‌లో స్టార్ట్ కానుందని, ఈ మూవీ 2027 పొంగల్‌ను టార్గెట్ చేయబోతుందని తెలుస్తోంది. వెంకీ, కళ్యాణ్ రామ్‌లకు కీర్తి, కృతిని తెస్తాడో లేదో అనిల్ అప్డేట్ ఇస్తాడేమో చూడాలి. ఈ ఇద్దరు ఫిక్సైతే మాత్రం ఫామ్ కోల్పోయిన భామలు సక్సెస్ ట్రాక్ ఎక్కినట్లే.

దసరా తర్వాత కీర్తి సురేష్ నటించిన ఏ ఫిల్మ్ హిట్ కాలేదు. తెలుగు, తమిళ్, హిందీలో చక్కర్లు కొడుతున్నా.. సక్సెస్ టెస్ట్ ఇంకా తగలలేదు. భోళా శంకర్‌లో చిరంజీవి చెల్లిగా నటించిన కీర్తి.. మళ్లీ సిల్వర్ స్క్రీన్‌పై కనిపించలేదు. ప్రస్తుతం 'రౌడీ జనార్ధనా' ఒక్కటే ఆమె చేతిలో ఉన్న తెలుగు ప్రాజెక్ట్. ఇక ఉప్పెనతో బేబమ్మగా రిజిస్టరైన కృతి శెట్టి అప్పుడెప్పుడో వచ్చిన బంగ్రారాజుతో హిట్ టెస్ట్ చూసింది. అక్కడ నుంచి




వరుస డిజాస్టర్సే. తెలుగులో కూడా ఆఫర్స్ పూర్తిగా నిల్. ఈ టైంలో అనిల్ నుంచి ఛాన్స్ వచ్చిందంటే.. మళ్లీ ఇక్కడ కెరీర్ పుంజుకున్నట్లే. ఈ వార్తలు నిజమైతే.. కీర్తి, కృతిల ఖాతాలో సక్సెస్ పడినట్లే. ఎందుకంటే.. అక్కడ సినిమా తీస్తుంది అనిల్. అనిల్ అంటేనే సక్సెస్.. సక్సెస్ అంటేనే అనిల్ అని టాలీవుడ్‌లో ఓ ముద్ర పడిపోయింది.

# అడగ్గానే రామ్ చరణ్ రూ.40లక్షలు ఇచ్చారు

రామ్ చరణ్ ఎంతోమందికి సాయం చేశారని ఆయన ఇండస్ట్రీలో ఉండటం అందరి అదృష్టమని కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అన్నారు. రామ్ చరణ్ పుట్టినరోజు ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. చరణ్‌ది గొప్ప మనసని కొనియాడారు. "డాన్సర్లు ఎంత కష్టపడతారో చరణ్ అన్నకు తెలుసు. వాళ్లకు ఇన్సూరెన్స్ చేయిస్తా అని గతేడాది చెప్పారు. దానికోసం అడగ్గానే 40 లక్షలు ఇచ్చారు. ఇది డబ్బు మాత్రమే కాదు.. 600 కుటుంబాల ఆరోగ్యం. కనీసం 2000 మందికి ఇన్సూరెన్స్ చేయించారు. ఈ రోజుల్లో 40 రూపాయలు ఇవ్వడమే కష్టం. అలాంటిది ఇన్ని లక్షలు అడగ్గానే ఇవ్వడం ఆయన గొప్పతనం. డాన్సర్స్ యూనియన్ మొత్తం ఆయనకు రుణపడి ఉంటుంది. అలాంటి గొప్ప వ్యక్తిని మాకు అందించిన చిరంజీవిని ఎప్పటికీ మర్చిపోలేం. టాలెంట్ ఉన్న వాళ్లను ప్రోత్సహించడంలో చరణ్ ముందుంటారు. ఎవరికి ఆపద వచ్చినా ఆదుకుంటారు. దానికి నేనే ఉదాహరణ" అని జానీ మాస్టర్ చెప్పారు.



# 'భైరవ-రుద్ర' సేమ్ టు సేమ్ అట!?

తెలుగు సినిమా స్థాయిని ప్రపంచవ్యాప్తంగా మరింత చాటి చెప్పేలా వస్తున్న రెండు భారీ ప్రాజెక్ట్స్ మధ్య ఇప్పుడు ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'కల్కి 2898 AD' ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించగా, ప్రస్తుతం సీక్వెల్ షూటింగ్ జరుగుతోంది. ఇక రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు నటిస్తున్న 'వారణాసి' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, ఈ రెండు సినిమాల్లోని హీరోల పాత్రలకు సంబంధించిన న్యూస్ ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన 'కల్కి'లో ప్రభాస్ భైరవ అనే బౌంటీ హంటర్ పాత్రలో కనిపించారు. మోడ్రన్ టెక్నాలజీ మరియు పురాణాలను మేళవించి చూపించిన ఈ పాత్ర ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చింది.

అయితే, ఇప్పుడు వారణాసి సినిమాలో మహేష్ బాబు పోషిస్తున్న రుద్ర పాత్ర కూడా బౌంటీ హంటర్ తరహాలోనే ఉంటుందని, గత మూడు నాలుగు రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ పాత్రకు త్రేతాయుగంలోని శ్రీరాముడి పాత్రకు లింక్ ఉంటుందని అంటున్నారు. కల్కిలో ప్రభాస్ భైరవ పాత్ర, ద్వాపర యుగంలోని కర్ణుడి పాత్రకు లింక్ అయిన సంగతి తెలిసిందే. దీంతో.. ప్రభాస్‌మహేష్ ఒకే తరహా పాత్రలు పోషిస్తున్నారనే టాక్ నడుస్తోంది. ఈ సినిమాల కథా నేపథ్యం మాత్రం వేరే అయినప్పటికీ.. ఇద్దరు హీరోలు మాత్రం బౌంటీ హంటర్లే.. అనేదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అలాగే.. వారి మూలాలు పురాణ పురుషులతో ముడిపడి ఉండటం విశేషం. అయితే, వారణాసిలో మహేష్ బాబు బౌంటీ హంటర్ అనే వార్తల్లో ఎంత వరకు నిజముందనేది ఇప్పుడే ఓ అంచనాకు రాలేము. అన్నట్టు.. వారణాసిలో మహేష్ బాబు శ్రీరాముడిగా కనిపించనున్న సంగతి తెలిసిందే. రాజమౌళి మేకింగ్‌కు థియేటర్లో రాముడి ఎపిసోడ్‌కు గూస్‌బంప్స్ గ్యారెంటీ!




# డాన్స్ అంటేనే చాలా భయం.. గంటల తరబడి ప్రాక్టీస్ చేసేవాడిని

యాంగ్రీ యంగ్ మ్యాన్ రాజశేఖర్ తాజాగా శర్వానంద్ హీరోగా రూపొందిన 'బైకర్' చిత్రంలో కీలక పాత్రలో నటించాడు. దాంతో ఈయన వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నారు. తాజా ఇంటర్వ్యూలో తాను హీరోగా బిజీగా కొనసాగుతున్న సమయంలో ఏ విషయంలో ఎక్కువగా ఇబ్బంది పడ్డానో చెప్పుకొచ్చాడు. రాజశేఖర్ మాట్లాడుతూ... "నేను ఎన్నో సినిమాల్లో మాస్ పాత్రల్లో నటించాను. యాక్షన్ సన్నివేశాల్లో నటించడం నాకు చాలా ఈజీగా అనిపించేది. ఎంత కష్టమైన యాక్షన్ బ్లాక్ అయినా చాలా సులువుగా చేసేవాడిని. కానీ డాన్స్ విషయానికి వస్తే మాత్రం నాకు చాలా భయం వేసేది. సాధారణంగానే నా బాడీలో రిథమ్ ఉండదు. దాంతో చిన్న చిన్న మూమెంట్స్ కూడా వేయడానికి చాలా ఇబ్బంది పడేవాడిని. కొన్ని సందర్భాల్లో డాన్స్ మాస్టర్లు నాకు ఒక స్టెప్ ఇస్తే, దానిని నేను గంటల తరబడి ప్రాక్టీస్ చేసి చేసేవాడిని. ఇక అలా ఎంతో కష్టపడి చేయడం వల్ల కొన్ని సంవత్సరాలకు డాన్స్ కాస్త ఈజీ అయ్యింది.



ఏదేమైనా నా కెరీర్‌లో డాన్స్ అనేది కాస్త కష్టంగానే ఉండేది" అని రాజశేఖర్ తాజాగా చెప్పుకొచ్చాడు. ఇలా ఈ నటుడు తనకు డ్యాన్స్ రాదనే విషయాన్ని ఏమాత్రం మొహమాటం లేకుండా చెప్పడంతో, చాలామంది రాజశేఖర్ చాలా గ్రేట్... ఉన్నది ఉన్నట్లుగా క్లియర్‌గా చెప్పారని ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక ఈయన కీలక పాత్రలో నటించిన 'బైకర్' చిత్రం మంచి విజయం సాధిస్తే, రాజశేఖర్‌కు వరుసగా తెలుగు చిత్రాల్లో అవకాశాలు దక్కుతాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# జై హనుమాన్.. యాక్షన్ మొదలు

'కాంతార' విజయాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు కథానాయకుడు రిషబ్ శెట్టి. ఇప్పుడాయన 'జై హనుమాన్' కోసం రంగంలోకి దిగారు. విజయవంతమైన 'హనుమాన్' చిత్రానికి కొనసాగింపుగా ప్రశాంత్ వర్మ రూపొందిస్తున్న సినిమా ఇది. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రం తాజాగా హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకుందని సమాచారం. దీనిలో భాగంగా ప్రత్యేకంగా సిద్ధం చేసిన సెట్‌లో రిషబ్‌తో పాటు ముఖ్య తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. రాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేంటి అనే అంశం చుట్టూ అల్లుకున్న ఆసక్తికర కథతో భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తెరకెక్కిస్తున్నారు. టైటిల్ పాత్రలో రిషబ్ అలరించనున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎం కీరవాణి సంగీతమందిస్తుండగా.. ఎస్ తిరునావుక్కరసు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.




# పెళ్లైన నెలరోజులకే రష్మిక ఎమోషనల్ పోస్ట్

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల పెళ్లి జరిగి అప్పుడే నెల రోజులు గడిచిపోయింది. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వీరిద్దరూ ఒక్కటైన సంగతి మనందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో పెళ్లి ఫొటోలను షేర్ చేస్తూ, తన మనసులోని మాటలను ఎంతో ప్రేమగా బయటపెట్టింది. "పెళ్లి జరిగి అప్పుడే ఒక నెల అయిపోయిందంటే నేను నమ్మలేకపోతున్నాను. పెళ్లి అనేది నాకు ఎప్పుడూ ఒక కలలా అనిపించేది, కానీ ఇప్పుడు అది నిజమై నెల రోజులు పూర్తి చేసుకున్నాం" అంటూ రష్మిక తన ఆనందాన్ని పంచుకుంది. ఈ పెళ్లి ప్రయాణంలో తనకు తోడుగా నిలిచిన కొందరు మహిళలను ఆమె రక్షక దేవతలు అని పిలుస్తూ కృతజ్ఞతలు తెలిపింది. ముఖ్యంగా తన స్నేహితురాలు ఐశ్వ గురించి చెబుతూ.. "నువ్వు నాకు ఎన్నో ఏళ్లుగా ఒక కొండంత అండగా నిలిచావు. బయట ఎవరికీ చెప్పుకోలేని ఎన్నో విషయాల్లో నువ్వు నాకు తోడుగా ఉన్నావు.


నా మనసులో బాధను ఎవరూ అర్థం చేసుకోలేకపోయినా, నువ్వు మాత్రం నా పక్కనే ఉండి ధైర్యం చెప్పేదానివి. ఈ పెళ్లి ఇంత బాగా జరగడానికి కారణం నువ్వే" అని ఎమోషనల్ అయ్యింది. ఈ పెళ్లి వేడుకను అద్భుతంగా ప్లాన్ చేసిన ప్రియ మాగంటి, అర్పిత మరియు ఈవెంట్ టీమ్‌కు కూడా రష్మిక ప్రత్యేకంగా థాంక్స్ చెప్పింది. "మా ఆలోచనలు కొంచెం వెరైటీగా, పాత పద్ధతులకు భిన్నంగా ఉన్నా సరే.. మీరు ఒక్కసారి కూడా కాదు అనకుండా మా కలను నిజం చేశారు. మా కుటుంబ సభ్యులందరికీ మీ పనితనం చాలా బాగా నచ్చింది" అని ప్రశంసలు కురిపించింది. చివరగా, "మిగతావన్నీ మర్చిపోయి ఈ రోజులను ఎంజాయ్ చేయండి అని చెప్పిన మీ అందరి వల్లే నేను ప్రశాంతంగా ఉండగలిగాను. మీరే నా చిన్న ప్రపంచం" అంటూ రష్మిక పెట్టిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇక అది చూసిన నెటిజన్లు రెడ్ హార్ట్ సింబల్స్ షేర్ చేస్తున్నారు.



# షూటింగ్ సెట్స్‌లో మార్పు రావాల్సిందే..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు తాజాగా చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులు, వారి కెరీర్ ఎదుగుదలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, సినిమా రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను ఎంతో ధైర్యంగా ఎత్తిచూపారు. పరిశ్రమలో మహిళలు ప్రతి చిన్న గుర్తింపు కోసం పురుషుల కంటే రెట్టింపు కష్టపడాల్సి వస్తోందని సమంత ఆవేదన వ్యక్తం చేశారు. "మనం ఇతరుల సౌకర్యం కోసం మన షెడ్యూల్స్‌ని, మన అభిప్రాయాలను, మన ఆశయాలను నిరంతరం మార్చుకుంటాం. ఇది ఒక త్యాగం అని కూడా గుర్తించలేనంతగా మనం దీనికి అలవాటు పడిపోయాం. ఒకే పరిస్థితిలో పురుషుల కంటే మహిళలు పది రెట్లు ఎక్కువగా క్షమాపణలు చెబుతారని మీకు తెలుసా? ఇక చాలు.. ఆపండి. మీరు కష్టపడి సంపాదించుకున్న గౌరవాన్ని అనుభవించే హక్కు మీకు ఉంది. అంబిషన్ అనేది క్యారెక్టర్‌లో లోపం కాదు.. అది మీ బలం" అని ఆమె స్పష్టం చేశారు. అలాగే సినిమా ప్రపంచంలో భవిష్యత్తు ఎలా ఉండాలో సమంత తన ఆలోచనలను పంచుకున్నారు.

లేడీ ఓరియంటెడ్ సినిమాలను ఒక రిస్క్ లాగానో లేదా ఒక ప్రత్యేక కేటగిరీ లాగానో చూడటం ఆపి, వాటిని కేవలం కథలు అని పిలిచే రోజు రావాలని ఆమె కోరారు. తెరపై మహిళలు కేవలం హీరోకి ధైర్యం చెప్పడానికో లేదా ఒకరి భార్యగానో పరిమితం కాకుండా, నిజ జీవితంలో ఉండే మహిళల్లాగే క్లిష్టమైన మనస్తత్వంతో ఉండాలని అన్నారు. షూటింగ్ సెట్స్‌లో మహిళల భద్రత గురించి అప్పుడప్పుడు చర్చించడం కాదు, అది ఈ పరిశ్రమకు ఒక ప్రాథమిక పునాదిలా మారాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట సంచలనంగా మారాయి.



# ఆటే నా పొగరు..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో రాబోతున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేడు చరణ్ పుట్టినరోజును పురస్కరించుకుని చిత్ర యూనిట్ విడుదల చేసిన స్పెషల్ గ్లింప్స్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఈ సినిమాలో చరణ్ మునుపెన్నడూ లేని విధంగా ఒక రా అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ గ్లింప్స్‌లో రామ్ చరణ్ తన బాడీని మలిచిన తీరు అద్భుతంగా ఉంది. కఠినమైన కసరత్తులు చేస్తూ, సిక్స్ ప్యాక్ బాడీతో ఆయన కనిపిస్తున్న విజువల్స్ అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నాయి. ముఖ్యంగా హనుమాన్ చేతిలోఉండే గద పట్టుకుని శత్రువులను వేటాడుతున్న తీరు చూస్తుంటే, ఈ సినిమాలో యాక్షన్ సీక్వెన్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో అర్థమవుతోంది. ఇక ఈ వీడియోలో వినిపిస్తున్న డైలాగ్స్ మూవీపై అంచనాలను ఒక్కసారిగా పెంచేశాయి.

"కుస్తీ అంటే బంతితో బ్యాటుకు ఎదురేళ్లు ఆట కాదురా.. ప్రాణంతో చావుకు ఎదురెళ్లే ఆట.. ఆటే నా పొగరు" అని చరణ్ తనదైన యాసలో చెప్పడం చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. అలాగే శత్రువులను హెచ్చరిస్తూ.. "ఇప్పుడు సెప్పు.. ఉంటావా.. పోతావా?" అని చెప్పే డైలాగ్ థియేటర్లలో విజిల్స్ వేయించేలా ఉంది. చరణ్ వాయిస్ బేస్, ఆటిట్యూడ్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా.. గ్లింప్స్‌లో వినిపిస్తున్న బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విజువల్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లింది. బుచ్చిబాబు సనా తన మొదటి సినిమా 'ఉప్పెన'తోనే తన మార్క్ చూపించారు. ఇక ఇప్పుడు 'పెద్ది'తో చరణ్‌ను ఒక పవర్‌ఫుల్ స్పోర్ట్స్ డ్రామాలో చూపించబోతున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్‌కు జోడీగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ కథలో చరణ్ ఒక అథ్లెట్‌గా కనిపించబోతున్నారని సమాచారం. నేడు విడుదలైన ఈ చిన్న వీడియోతోనే సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

